# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 259 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 01-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




గదిలో కూర్చోవడం కాదు.. చర్చకు రా..?



ఇందిరా గాంధీ అంటే ఎమర్జెన్సీ కాదు..

## బాధితుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు..

**ప్రతి కార్మికుడు సైనికుడిలా సేవలందించారు**

మొంథా తుఫాను సమయంలో విద్యుత్ శాఖలోని ప్రతి కార్మికుడు సైనికుడిలా సేవలందించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

ఇటీవల మొంథా తుఫాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి.

తుఫాను తగ్గుముఖం పట్టడంతో పరిస్థితులు సద్దుమణుగుతున్నాయి.



మొంథా తుఫాను సమయంలో విద్యుత్ శాఖలోని ప్రతి కార్మికుడు సైనికుడిలా సేవలందించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. **మిగతా 2లో**

## సర్దార్ పటేల్‌కు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్లు పట్టింది



సర్దార్ పటేల్ వారసత్వాన్ని కాంగ్రెస్ గౌరవించలేదని అమిత్ షా ఆరోపణ

ఆయన మరణించాక భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ కు 41 ఏళ్లు పట్టిందని విమర్శ

మోదీ ప్రధాని అయ్యాకే పటేల్‌కు సముచిత గౌరవం దక్కిందన్న హోంమంత్రి

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో **మిగతా 2లో**

## చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఉచిత పంటల బీమా ఎత్తేశారు

**ఇది మ్యాన్ మేడ్ డిజాస్టర్: జగన్**

ఆధునిక భారతదేశ శిల్పి.. వైఎస్ జగన్ ట్వీట్

రైతుకు భరోసా ఏదీ?: వైఎస్ జగన్

ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టారు.. ఈ-క్రాప్ నీరుగార్చారు

రెండేళ్లలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి ఒక్క రైతుకూ రూ.40 వేలు చొప్పున ఇవ్వాల్సి ఉంటే రూ.5 వేలే ఇచ్చారు



మొంథా తుపాన్ పై వైసీపీ నేతలతో మాజీ ముఖ్యమంత్రి జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.దాదాపు 25 జిల్లాలపై మొంథా తుపాన్ ప్రభావం చూపిందని అన్నారు. **మిగతా 2లో**

## 'చంద్రబాబును చూడండి, ఎంత చక్కగా పనిచేస్తున్నారో...



- ❄ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది
- ❄దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని పాఠశాల, కళాశాలలో ఐక్యత పాదయాత్రలు, వ్యాసరచన పోటీలు, క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
- ❄అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఎంపీ ఈటల ధ్వజమెత్తారు.

భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకల సందర్భంగా శామీర్ పేట్ లోని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో యూనిటీ మార్చ్ వాక్ ఫర్ యూనిటీ, వాక్ ఫర్ భారత్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ ప్రసంగించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ **మిగతా 2లో**

హైదరాబాద్ బిడ్డ, క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో చోటు దక్కకుండా కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు.

మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వవద్దంటూ బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేయడాన్ని ఆయన ఖండించారు.

అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించారని ఆయన కొనియాడారు.

దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడం దారుణమని భట్టివిక్రమార్క అన్నారు.

దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే అందరూ స్వాగతించాలని, కానీ ఆయనను వద్దంటూ లేఖలు రాయడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అజారుద్దీన్‌కు కేబినెట్లో చోటు కల్పించవద్దనే కుట్రలు కనిపిస్తున్నాయి

**అజారుద్దీన్ మన దేశ, రాష్ట్ర కీర్తిపతాకాలను రెపరెపలాడించిన వ్యక్తి**

**అలాంటి వ్యక్తిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడమేంటి**

**ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సహకరించేందుకే బీజేపీ లేఖ రాసింది**

**పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం**

**అది కేవలం ఆహారం గురించి మాత్రమే కాదు..**



హైదరాబాద్ బిడ్డ, క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో చోటు దక్కకుండా కుట్రలు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వవద్దంటూ బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు **మిగతా 2లో**

## డిప్యూటీ సీఎం పదవిపై ఆశలేదు



- ⌘పీసీసీ చీఫ్ పెద్ద బాధ్యతే
- ⌘42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- ⌘మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ సిటీ: ఉప ముఖ్యమంత్రి పదవిపై తనకు అస్సలు ఆశ లేదని.. పీసీసీ చీఫ్‌గా చాలా సంతృప్తిగా ఉన్నానని మహేశ్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ పదవి బరువు బాధ్యతలతో కూడుకున్న **మిగతా 2లో**

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

భారత్‌లో ఆల్‌టైమ్ రికార్డు ఆదాయం నమోదు చేసిన యాపిల్

సెప్టెంబర్ త్రైమాసికంలో 102.5 బిలియన్ డాలర్ల రికార్డు రెవెన్యూ



టెక్ దిగ్గజం యాపిల్, సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. **మిగతా 2లో**

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

టాంజానియాలోని అరుషాలో విధ్వంసం దృశ్యం

జనం నిరసనలు.. వీధుల్లోకి మిలటరీ



నైరోబి(కెన్యా): టాంజానియాలో ఎన్నికలు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గురువారం రెండో రోజు కూడా నిరసనలు కొనసాగాయి. వివిధ ఘటనల్లో ఇద్దరు చనిపోయినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1961 నుంచి అధికారంలో **మిగతా 2లో**

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.

దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించారు.



బుసాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, **మిగతా 2లో**

## ఎంఎస్‌రాజు వ్యాఖ్యలపై పవన్ ఎందుకు స్పందించడం లేదు?




- ❖భగవద్గీతను కించపరిచిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు.
- ❖ఆయన్ను వెంటనే టీటీడీ పాలకమండలి సభ్యునిగా తొలగించాలన్నారు
- ❖హిందూ ధర్మాన్ని వ్యతిరేకించే ఇలాంటి వారికి టీటీడీలో సభ్యునిగా కొనసాగిస్తారా?

భగవద్గీతను కించపరిచిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత, **మిగతా 2లో**

ఫైవ్ పాయింట్ ఫార్ములాతో పని చేసిన టీమ్ ఆంధ్రప్రదేశ్

మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ వంటి అంశాలపై ఫోకస్

రక్షణ-సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగం

ఐదు రోజుల పాటు రాత్రి పగలు పనిచేసిన అధికార యంత్రాంగం

ప్రభుత్వ ముందస్తు చర్యలతో తగ్గిన ఆస్తి, ప్రాణ నష్టం

క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల్ని పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణ పనుల ను పరుగులు పెట్టించిన విషయం తెలిసిందే.అయితే ఈ పనులు ఇప్పటివరకూ ఎంత వరకు వచ్చారు...?, కాంట్రాక్టర్లు ఎలా చేస్తున్నారు.

పనుల్లో నాణ్యత ఉందా లేదా అనే అంశాలపై సీఎం చంద్రబాబు మరింత ఫోకస్ పెట్టారు.

ఈ మేరకు అమరావతి నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు, ఆయా సంస్థల యజమాన్యాలతోపాటు అధికారులను చంద్రబాబు మాట్లాడారు.

## వేగం.. నాణ్యత రెండూ ఉండాల్సిందే

**సర్దార్ వల్లభాయ్ పటేల్ కు సీఎం చంద్రబాబు నివాళి**

**ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షణ, పరిష్కారం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణ పనుల ను పరుగులు పెట్టించిన విషయం తెలిసిందే.అయితే ఈ పనులు ఇప్పటివరకూ ఎంత వరకు వచ్చారు...?, కాంట్రాక్టర్లు ఎలా చేస్తున్నారు. **మిగతా 2లో**

**నేటి స్వతంత్ర భారతం ఒక రూపును సంతరించుకోవడానికి ప్రధాన కారణంగా నిలిచారు. ఉక్కు మనిషిగా, సమైక్యతా స్ఫూర్తికి నిలువెత్తు రూపంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రజలు ఆరాధిస్తారు**



## పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు




- ▶▶సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో ర్యాలీ నిర్వహించారు.
- ▶▶ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ ఇతర నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.
- ▶▶దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు **మిగతా 2లో**

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో రికార్డు స్థాయిలో ఆదాయం సాధించినట్లు కంపెనీ సీఈఓ టిమ్ కుక్ వెల్లడించారు. ఐఫోన్ అమ్మకాలు భారీగా పెరగడంతో ఇండియాలో తమకు ఆల్ టైమ్ రెవెన్యూ రికార్డ్ నమోదైందని ఆయన స్పష్టం చేశారు.కంపెనీ ఆర్థిక ఫలితాలను విడుదల చేసిన అనంతరం టిమ్ కుక్ విశ్లేషకులతో మాట్లాడారు. "భారత్, యూఏఈ వంటి వర్ధమాన మార్కెట్లలో కొత్త స్టోర్లను ప్రారంభించాం. మా అత్యుత్తమ ఉత్పత్తులతో ఈ ఏడాది అత్యంత రద్దీ సీజన్‌కు సిద్ధమవుతున్నాం" అని ఆయన తెలిపారు. అమెరికా, కెనడా, పశ్చిమ యూరప్, జపాన్, కొరియా వంటి దిగ్గజ కొద్ది దేశాల్లో కూడా రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైనట్లు టిమ్ కుక్ వెల్లడించారు. ఈ త్రైమాసికంలో ఐఫోన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా 49 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని కంపెనీ పేర్కొంది. యాపిల్ సీఎఫ్ఓ కెవాన్ పరేఖ్ మాట్లాడుతూ... "భారత్‌లో ఆల్ టైమ్ రికార్డ్ నమోదు చేశాం. లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, దక్షిణాసియా వంటి అనేక అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సెప్టెంబర్ త్రైమాసికంలో రికార్డులు సృష్టించాం" అని వివరించారు.

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

ఉన్న చమా చా మపిందుజి(సీసీఎం) మరోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటోంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు నేతల్ని ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంస్కరణలకు పిలుపునిచ్చిన ప్రధాన ప్రతిపక్ష నేత టుండు లిస్సును దేశద్రోహం నేరం కింద జైలులో పెట్టారు. రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి లుహగా ఎంపినాను సైతం అనర్హుడిగా ప్రకటించారు. దీంతో, ప్రస్తుత అధ్యక్షురాలు సమియా సులుహు హసన్‌తో ఎన్నికల బరిలో చిన్నాచితకా పార్టీలకు చెందిన 16 మంది పోటీ పడ్డారు. వీరెవరూ ప్రచారం కూడా చేయలేదు. బుధవారం పోలింగ్ జరిగింది. జనం స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నిరసన కారులు ఒక బస్సును, గ్యాస్ స్టేషన్‌ను నిప్పంటించారు. పలు చోట్ల పోలీస్‌స్టేషన్లపై దాడులకు దిగారు. పోలింగ్ స్టేషన్లను ధ్వంసం చేశారు. ఘర్షణల్లో ఒక పౌరుడు, ఒక పోలీసు అధికారి చనిపోయారు. దీంతో, ప్రభుత్వం బుధవారం సాయంత్రం వాణిజ్య రాజధాని దారెస్సలామ్‌లో కర్ఫ్యూ విధించింది. అయినప్పటికీ రాత్రి నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. ఉద్యోగులను ఇళ్ల నుంచే విధులు నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. అత్యవసరం కాని సిబ్బంది బయటకు రావద్దని సూచించింది. రహదారులపై ఆర్మీ అడ్డంకులను ఏర్పాటు చేసింది. సరైన పత్రాలు లేని వారిని ఇళ్లకు పంపించి వేసింది.

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. వాణిజ్యం, అరుదైన ఖనిజాల ఎగుమతి సహా ముఖ్యమైన అంశాలపై ఇరు దేశాల మధ్య ఒక అవగాహన కుదిరిందని, దీంతో చైనాపై టారిఫ్‌ను 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. అలాగే అరుదైన ఖనిజాల విషయంలో చైనాతో నెలకొన్న సమస్యను పరిష్కరించినట్లు ఆయన అన్నారు.

### 'చంద్రబాబును చూడండి, ఎంత చక్కగా పనిచేస్తున్నారో...

జయంతి సందర్భంగా భారతదేశంలోని అన్ని జిల్లాల్లో మేరా యువ భారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని పాఠశాలు, కళాశాలల్లో ఐక్యత పాదయాత్రలు, వ్యాసరచన పోటీలు, క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఎంపీ ఈటల ధ్వజమెత్తారు. మొంథ హెచ్చరికలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా మొంథా తుఫాన్ భారీన పడి రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లేలా చేసిందన్నారు.మొంథా తుఫాన్ బాధితులను పరామర్శిస్తూ వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అటు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు అందక విద్యాసంస్థలు ఇబ్బందులపాలు చేస్తున్నది, ఫీజు రియంబర్స్ మెంట్ అందక విద్యార్థులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామ పంచాయతీలలో అప్పటి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు చేసిన పనుల బకాయిలు రాక వారిని అప్పులపాలు చేసిందన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ చేసిన తప్పే ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. త్వరలో ప్రజలు కేసీఆర్ కు బుద్ధి చెప్పినట్లే, రేవంత్ రెడ్డి కి కూడా చెప్తారన్నారు. నాయకులను జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి పై లేదన్నారు.

## డిప్యూటీ సీఎం పదవిపై ఆశలేదు

చాలా పెద్దదన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తుందని మహేశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. మాజీ ఎంపీ అజహరుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా బీజేపీ అడ్డుపడుతోందని ఆయన మండిపడ్డారు. ఏది ఏమైనప్పటికీ కచ్చితంగా మంత్రివర్గంలోకి తీసుకొని తీరుతామని స్పష్టం చేశారు.డిసెంబర్‌లో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేయనున్నట్లు మహేశ్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కె నగేశ్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, రాజమహేందర్, జావేద్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌రాజు వ్యాఖ్యలపై పవన్ ఎందుకు స్పందించడం లేదు?

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. ఆయన్ను వెంటనే టీటీడీ పాలకమండలి సభ్యునిగా తొలగించాలన్నారు. హిందూ ధర్మాన్ని వ్యతిరేకించే ఇలాంటి వారికి టీటీడీలో సభ్యునిగా కొనసాగిస్తారా?. టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చటం సిగ్గుచేటు. ప్రపంచానికే మార్గదర్శకంగా ఉన్న భగవద్గీతను టీడీపీ ఎమ్మెల్యే రాజు కించపరచటం దారుణం" అంటూ మల్లాది విష్ణు మండిపడ్డారు.అలాంటి వ్యక్తిని టీటీడీ సభ్యునిగా నియమించటాన్ని ఏం అనాలి?. టీటీడీ చరిత్రలో ఇలాంటి సభ్యుడిని ఎప్పుడూ చూడలేదు. ఇంత జరుగుతున్నా సనాతని అని చెప్పుకునే పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదు?. టీటీడీ గోశాలను ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టాలని నిర్ణయించటం దారుణం. ఇదేనా టీటీడీ గోసంరక్షణ?. చంద్రబాబుది హిందూ వ్యతిరేక ప్రభుత్వం. హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యే రాజుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో వరుసగా అపచారాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బీజేపీ కూడా ఎందుకు మాట్లాడటం లేదు?" అంటూ మల్లాది విష్ణు ప్రశ్నించారు.

## పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ ఇతర నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఆయన కలలు సాకారం చేసేలా ఆయన జయంతి రోజు సమైక్యత పరుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ తొలి హోమ్ మినిస్టర్‌గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కారణంగా భారతదేశమంతా సమైక్యంగా ఉందన్నారు. స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఆయన 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పటేల్‌ను స్మరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.దేశంలో ఉన్న 560 సంస్థానాలను కలిపి భారతదేశం అంతా ఒకటిగా చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు. స్వాతంత్రం తర్వాత కూడా ఆయన నిరంతర కృషితో ప్రజల కోసం, దేశం కోసం పనిచేశారన్నారు. నిజాంలు స్వయం ప్రతిపత్తి కోరితే దేశమంత సమైక్యంగా ఉండాలని దేశంలో అందరూ భాగస్వామ్యం కావాలని వారికి గట్టిగా చెప్పిన వ్యక్తి పటేల్ అని చెప్పుకొచ్చారు.

## గదిలో కూర్చోవడం కాదు.. చర్చకు రా..?

మొంథా తుపాను బీభత్సంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.అయితే పంటల బీమాపై సోషల్ మీడియాలో కొందరు వైసీపీ నేతలు, కార్యకర్తలు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. దీంతో మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా పెనమలూరులో పర్యటించిన ఆయన జగన్‌పై మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వైఎస్ జగన్‌మాత్రం గదిలో కూర్చుని దుష్ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.కేవలం విమానం లేనందునే జగన్ బెంగళూరు నుంచి రాష్ట్రానికి రావడంలేదని విమర్శించారు. పంటల బీమాపై జగన్ అసత్యాలు మాట్లాడుతున్నారని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలకు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. గత ప్రభుత్వం ఏం చేసింది.. కూటమి సర్కార్ ఏం చేసిందనేదానిపై వాస్తవ నివేదికలతో చర్చకు వస్తామని ఛాలెంజ్ చేశారు. మామిడి రైతులను ఆదుకుంటే దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారని మంత్రి అచెన్నాయుడు మండిపడ్డారు.

## ఇందిరా గాంధీ అంటే ఎమర్జెన్సీ కాదు..

ఇందిరా గాంధీ అంటే కేవలం ఎమర్జెన్సీ కాదు.. అభివృద్ధి, దూరదృష్టి, దౌత్య నాయకత్వానికి ప్రతీకగా తన పాలనలో చూపారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం సచివాలయంలో తన ఛాంబర్‌లో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గరీబీ హటావో నినాదంతో సామాజిక న్యాయ పోరాటానికి చిహ్నమైన నాయకురాలని అన్నారు. 20 సూత్రాల కార్యక్రమంతో గ్రామీణ పేదరిక నిర్మూలనకు మార్గదర్శకులని అభివర్ణించారు. మహిళా సాధికారత, తాగునీరు, ఆరోగ్యం, చిన్నారుల పోషణ, ఎస్సీ, ఎస్టీ న్యాయం, అన్నీ ఇందిరమ్మ దృష్టిలో భాగమనీ పేర్కొన్నారు. దేశానికి ఆహార భద్రత కల్పించి, ఆత్మనిర్భర భారత్‌కు పునాది వేసిన దార్శనికురాలు అని కొనియాడారు. శ్వేత విప్లవంతో పాల ఉత్పత్తిలో భారత్‌కి కొత్త దిశ చూపిన విజనరీ నాయకురాలు అని అన్నారు. అప్పటి వరకు ధనవంతులకే పరిమితమైన బ్యాంకులను జాతీయం చేసి పేద రైతు తలుపు తట్టిన నేత అని అన్నారు.

# అజారుద్దీన్‌కు కేబినెట్లో చోటు కల్పించవద్దనే కుట్రలు కనిపిస్తున్నాయి

చేయడాన్ని ఆయన ఖండించారు. అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించారని ఆయన కొనియాడారు.దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడం దారుణమని భట్టివిక్రమార్క అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే అందరూ స్వాగతించాలని, కానీ ఆయనను వద్దంటూ లేఖలు రాయడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ నేతలు ఈ లేఖ రాశారని ఆయన ఆరోపించారు. గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందని అన్నారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలవలేదని తెలిసే బలహీన వ్యక్తిని నిలబెట్టిందని, అదే సమయంలో అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోకుండా గవర్నర్‌పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని ఆయన అన్నారు.ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేయడంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం స్పందించారు. మైనారిటీలకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే అడ్డుకునేలా బీజేపీ విషం చిమ్ముతోందని ఆయన మండిపడ్డారు. గొప్ప క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటే అడ్డుకునే ప్రయత్నాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉప ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి ఎలా తీసుకుంటారని బీజేపీ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించడంతో జన జీవనం అస్తవ్యస్తం గా మారిపోయింది.తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు **SDRF, PR** 27 నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో **RATIFY** చేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. తుపాను నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ భీకర తుపాను కృష్ణాజిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం అన్నారు. తుపాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సీఎండీలు మొదలుకొని విద్యుత్ శాఖలు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భారీ తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్లు పెట్టుకొని సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు వెళ్లారని డిప్యూటీ సీఎం వివరించారు.తుఫాను నేపథ్యంలో రెండు డిస్కాంల పరిధిలో 11. 33/11 కెవి సబ్ స్టేషన్లు దెబ్బతినగా ఏడు సబ్ స్టేషన్ లను తిరిగి పునరుద్ధరించారని గుర్తు చేశారు. అలాగే మిగిలిన వాటిని కూడా కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని భట్టి వివరించారు. 101. 33 కెవి లైన్లు దెబ్బతినగా అందులో 96 లైన్లను ఇప్పటికే పునరుద్ధరించారని.. మిగిలిన 5 లైన్లను పునరుద్ధరిస్తారని తెలిపారు. 11 కెవి లైన్లు 237 డామేజ్ కాగా ఇప్పటికే 227 లైన్లను పునరుద్ధరించారని వివరించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ లు 171 దెబ్బతినగా 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారని, మరో 122 ట్రాన్స్ఫార్మర్లను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం వివరించారు. 638 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా 304 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారని, మరో 334 స్తంభాలను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.హైదరాబాద్ మహానగరం గ్లోబల్ కేపెబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు రాజధానిగా నిలుస్తోందని, దీనికి నిదర్శనమే అంతర్జాతీయ ఫుడ్ దిగ్గజం మెక్‌డొనాల్డ్స్ తమ గ్లోబల్ ఆఫీస్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రతిభపై విశ్వాసం, ప్రభుత్వ పాలనపై నమ్మకంతోనే ఇలాంటి సంస్థలు తరలివస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం హైటెక్ సిటీలో 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్‌ను ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అమెరికా వెలుపల మెక్‌డొనాల్డ్స్ సంస్థ ఏర్పాటు చేసిన అతిపెద్ద కార్యాలయం ఇదే కావడం విశేషం.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మాజీ ప్రధానులు నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి నేతల దూరదృష్టితో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఒకప్పుడు మినార్లు, సరస్సులతో చారిత్రక నగరంగా ఉన్న హైదరాబాద్.. ఇప్పుడు డేటా, డిజైన్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారిందన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అత్యంత అనువైన వాతావరణం ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న నైపుణ్యం కలిగిన మానవ వనరుల వల్లే అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. కేవలం టెక్నాలజీ కంపెనీలే కాకుండా, అన్ని రంగాలకు చెందిన సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వివరించారు.

# వేగం.. నాణ్యత రెండూ ఉండాల్సిందే

పనుల్లో నాణ్యత ఉందా లేదా అనే అంశాలపై సీఎ చంద్రబాబు మరింత ఫోకస్ పెట్టారు. ఈ మేరకు అమరావతి నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు, ఆయా సంస్థల యజమాన్యాలతోపాటు అధికారులను చంద్రబాబు మాట్లాడారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనుల్లో నాణ్యత కచ్చితంగా పాటించాల్సిందేనని, వేగం కూడా మరింత పుంజుకోవాలని సూచించారు. అలాగే నిర్దేశించిన సమయానికల్లా రాజధాని పనులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు క్యాంప్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.జాతీయ ఐక్యతా దినోత్సవం పురస్కరించుకొని దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజలంతా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఏకతాటిపై నడవాలని సీఎం కోరారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వతంత్ర సమరయోధులు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. హోంమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. తన హయాంలో విభిన్న భాగాలుగా ఉన్న భారత దేశాన్ని ఏకం చేసేందుకు ఎంతో నిబద్ధతతో పని చేశారు. నేటి స్వతంత్ర భారతం ఒక రూపును సంతరించుకోవడానికి ప్రధాన కారణంగా నిలిచారు. ఉక్కు మనిషిగా, సమైక్యతా స్ఫూర్తికి నిలువెత్తు రూపంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రజలు ఆరాధిస్తారు. ఆయన జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రతి ఏడాది రాష్ట్రీయ ఏక్తా దివస్ ను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది.మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ. మొంథా తుఫాను విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం అమలు చేసిన పంచసూత్ర ప్రణాళిక ఇదే. తుఫాను హెచ్చరికలు వచ్చిన నాటి నుంచి నిరంతరం పర్యవేక్షించడం, ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం, తుఫాను తగ్గాక సాధారణ పరిస్థితులు తీసుకురావడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది.దీనికి పూర్తిస్థాయి సాంకేతికతను జోడించడం, క్షేత్రస్థాయిలో మంత్రులు, అధికారులు, ఉద్యోగులతో కూడిన బృందాలతో సమర్థవంతంగా పని చేయించడంతో మొంథా తుఫాను వల్ల కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించగలిగారు. ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో టీమ్ ఆంధ్రప్రదేశ్ పని చేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకునే దిశగా ఐదు రోజుల పాటు రాత్రింబవళ్లు అధికార యంత్రాంగం పనిచేసింది. ఇదే ఇప్పుడు సత్ఫలితాలను ఇచ్చింది. మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రం మీద ఎక్కువగా ఉంటుందనే వాతావరణ హెచ్చరిక రాగానే సీఎం చంద్రబాబు అప్రమత్తమయ్యారు.తుఫాన్ కదలికలను నిరంతరం సమీక్షించడం, ఏయే ప్రాంతాల్లో ఎక్కువ తుఫాన్ ప్రభావం ఉండొచ్చనే విషయాలను తెలుసుకోవడం, ఆ దిశగా క్షేత్రస్థాయిలో ఉన్న వారిని అప్రమత్తం చేస్తూ మొంథా తుఫాన్ తీరాన్ని తాకినా ప్రజల జీవితాలను తాకకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది ప్రభుత్వం. కొద్దిపాటి ప్రభావం ఉంటుందనుకున్న ప్రాంతాల్లోని వారిని కూడా పునరావాస శిబిరాలకు తరలించారు. క్షేత్ర స్థాయి నుంచి రియల్ టైంలో సమాచారాన్ని తీసుకోవడం, దాన్ని విశ్లేషించడం, వాటిని ఆయా విభాగాల బాధ్యులకు చేరవేసి, సమస్యను పరిష్కరించేలా చూడడం వంటి ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం సమర్థవంతంగా అమలు చేసింది.

# బాధితుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు..

ఇటీవల మొంథా తుఫాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. తుఫాను తగ్గుముఖం పట్టడంతో పరిస్థితులు సద్దుమణుగుతున్నాయి. అయితే తుఫాను సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ కార్మికులు క్షేత్ర స్థాయిలో పనిచేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను చేపట్టారు. తుఫానును సైతం లెక్క చేయకుండా విద్యుత్ సరఫరాకు కలిగిన ఆటంకాలను సాహసోపేతంగా అధిగమించారు. వారి నిబద్ధత పట్ల మంత్రి రవికుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో క్షేత్రస్థాయిలో ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించి ప్రతి ఒక్క విద్యుత్ శాఖ కార్మికుడు ఒక సైనికుడై క్లిష్ట పరిస్థితుల్లో సేవలందించి ప్రజల మన్ననలు పొందటం ఎంతో అభినందనీయం అన్నారు. తుపాను తీరం దాటిన 24 గంటల్లోనే 100 శాతం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయడం కార్మికుల నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. తుఫాను ధాటికి.. విద్యుత్ తీగలు తెగిపోయాయని, స్తంభాలు నేలకొరిగాయని, సబ్ స్టేషన్లు నీట మునిగాయని పేర్కొన్నారు. ఇటువంటి సంక్షోభంలో కార్మికులు చూపిన ధైర్యం, పట్టుదల, అహర్నిశలు వారు చేసిన శ్రమ ప్రజాసేవకు అద్దం పడుతుందని కొనియాడారు. కార్మికుల కృషితో తీవ్ర అంతరాయం తరువాత కూడా ప్రజలు సాధారణ జీవనాన్ని గడుపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ గొప్ప క్రతువులో భాగమైన ప్రతీ ఉద్యోగినీ అభినందించారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎండీలు, డైరెక్టర్లు, ఇతర అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు. మొంథా తుఫాన్ బాధితుల గురించి మాట్లాడే.. అర్హత మాజీ సీఎం జగన్‌కు లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరిగిన జగన్‌కు ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. తుఫాను వల్ల పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగలేదన్నది జగన్ బాదేమో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ శాఖ అప్రమత్తమైందని గొట్టిపాటి తెలిపారు.తుఫాన్ సమయంలో ఏ ఒక్కరికీ ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దాదాపు 1500 మంది విద్యుత్ శాఖ సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభావిత ప్రాంతాలకు పంపించినట్లు పేర్కొన్నారు. నష్టం జరిగిన 24 గంటల్లోనే విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించామని తెలిపారు. దాదాపు 13వేల విద్యుత్ స్తంభాలు, 3 వేల కిలోమీటర్లు మేర కండక్టర్లు, 3 వేల మేర ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని మంత్రి వెల్లడించారు.వ్యవసాయ, ఆక్వాకు సంబంధించి వాలిపోయిన విద్యుత్ స్తంభాలు వంటివి మరో 48 గంటల్లో పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. కొన్ని చోట్ల గాలుల వేగం ఎక్కువగా ఉన్నందునే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు. తుఫాన్ సమయంలో విద్యుత్ సిబ్బంది కూడా ప్రాణాలు పణంగా పెట్టి నిర్విరామంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రతీ ఒక్క విద్యుత్ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.ఒక్కో ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భారీ వర్షాలకు రైతన్నల ఆరుగాలం కష్టం నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు రైతులకు ఎంతటి నష్టాన్ని మిగిల్చాయో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో తారవ్వ అనే మహిళా రైతు ఆవేదన చూస్తే అర్థమవుతున్నదని తెలిపారు.తారవ్వ అధికారుల కాళ్లు పట్టుకున్న వీడియోను కవిత సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఉచిత పంటల బీమా ఎత్తేశారు

రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని చెప్పారు. 11 లక్షల ఎకరాల్లో వరి, 1.14 లక్షల ఎకరాల్లో పత్తి పంట, 1.15లక్షల ఎకరాల్లో వేరు శనగపంటకు నష్టం జరిగిందని అన్నారు. అంతేగాకుండా..1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలంతా రైతులకు తోడుగా నిలబడాలని జగన్ పిలుపునిచ్చారు. కూటమి 16 నెలల పాలనలో 16 విపత్తులు వచ్చాయని విమర్శించారు. ఎంతమంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారని ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు.ఎంతమంది రైతులను ఆదుకున్నారని అడిగారు. ఇది ప్రకృతి విపత్తు కాదు.. ఇది మ్యాన్ మేడ్ డిజాస్టర్ జగన్ అన్నారు. పంటనష్టం అంచనాలో రైతులకు వైసీపీ నేతలు, కార్యకర్తలు అండగా ఉండాలని జగన్ కోరారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఆధునిక భారతదేశ శిల్పి అంటూ ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. "సంస్థానాలను భారతదేశంలో కలపటంలో పటేల్ కృషి చేశారు. ఆయన చూపిన నిబద్ధత, దృఢమైన నిర్ణయాలు దేశానికి పునాదిగా మారాయి" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుకు భరోసా లేకుండా చేశారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుపాను బీభత్సం సృష్టించిందని... 15 లక్షల ఎకరాల్లో పంటలపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఉచిత పంటల బీమా పక్కాగా అమలయ్యేదని, రైతుల తరపున బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించేదని, విపత్తుల కారణంగా పంట నష్టపోతే రైతులకు బీమా పరిహారం దక్కేదని గుర్తుచేశారు. కానీ, కూటమి ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని రద్దు చేసిందని, ఇప్పుడు బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా సదుపాయం ఉందని, మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి? అంటూ సీఎం చంద్రబాబును నిలదీశారు. బాబు సృష్టించిన మరో విపత్తు ఇది అంటూ మండిపడ్డారు. మొంథా తుపాను నేపథ్యంలో గురువారం వైఎస్సార్‌సీపీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను కారణంగా సంభవించిన నష్టం, తర్వాత ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో ఆరా తీశారు. తుపాను సమయంలో పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలవడాన్ని ప్రశంసించారు. పంట నష్టం అంచనాల్లో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూడాలని, ప్రభుత్వం ఏ తప్పిదానికి ప్రయత్నించినా గట్టిగా ప్రశ్నియిచాలని, ఆ తప్పిదాన్ని సవరించుకునేలా చౌరవ చూపాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం నుంచి తగిన సాయం అందేలా ఒత్తిడి తీసుకురావడంపై నేతలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వైఎస్ జగన్ ఏం మాట్లాడారంటే... తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

మీ అందరికీ అభినందనలు

మోంథా తుపాను వచ్చినప్పటి నుంచి, ప్రజలతో మమేకమవుతూ మీమీ ప్రాంతాల్లో అసెంబ్లీ కో%-%ఆర్డినేటర్లు చురుగ్గా పాలుపంచుకుంటున్నారు. పార్టీ పిలుపు మేరకు మీరంతా చాలా చక్కగా, చురుగ్గా పనిచేస్తున్నారు. రైతులు, ప్రజలకు తోడుగా ఈ తుపానులో నిలిచారు. అందుకు మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు."ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది.

# సర్దార్ పటేల్‌కు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్లు పట్టింది

విమర్శించారు. పటేల్ మరణించిన 41 సంవత్సరాల తర్వాత ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు."సర్దార్ పటేల్ మరణానంతరం ఆయన వారసత్వాన్ని చెరిపివేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. ఆయనకు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్ల సమయం పట్టింది. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అతిపెద్దదైన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' నిర్మించి పటేల్‌కు అసలైన గౌరవాన్ని అందించారు" అని అమిత్ షా అన్నారు.సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల గురించి తెలియజేయడానికే తాను ఇక్కడికి వచ్చానని షా తెలిపారు. "భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఏకీకృతం చేయడంలో, ఏక్ భారత్ నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. రేపు ఆయన 150వ జయంతి. 2014 నుంచి ప్రధాని మోదీ ప్రతి ఏటా కేవడియాకు వచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు" అని పేర్కొన్నారు.ఈ ఏడాది నుంచి పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31న ప్రతి సంవత్సరం భారీ పరేడ్ నిర్వహించాలని హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు అమిత్ షా ప్రకటించారు. "ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాలు, పోలీస్ స్టేషన్ల స్థాయిలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తాం" అని వివరించారు. దీంతో పాటు నవంబర్ 1 నుంచి 15 వరకు ఏక్తా నగర్‌లో 'ఏక్ భారత్ పర్వ్' కార్యక్రమం ఉంటుందని, గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతినాడు అది ముగుస్తుందని తెలిపారు."సర్దార్ పటేల్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక సిద్ధాంతం. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మహాత్మాగాంధీ నేతృత్వంలోని ఎన్నో ఉద్యమాలకు వెన్నెముకగా నిలిచారు. అందుకే గాంధీజీ ఆయనకు ప్రేమతో 'సర్దార్' అనే బిరుదు ఇచ్చారు" అని అమిత్ షా అన్నారు. దేశ సమగ్రత విషయంలో పటేల్ తీసుకున్న నిర్ణయాత్మక పాత్రను గుర్తుచేస్తూ, "ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకల్లో ఉన్నప్పుడు, సర్దార్ పటేల్ కమాండ్ రూమ్‌లో ఉండి లక్షద్వీప్‌ను కాపాడేందుకు నావికాదళ అధికారులతో ఆపరేషన్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే ఆ దీవులు భారత్‌లో అంతర్భాగమయ్యాయి" అని అమిత్ షా వివరించారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, కుటుంబ సభ్యుల ఎదుట మంత్రిగా ప్రమాణం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హై కమాండ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలందరికీ తానేంటో తెలుసని..తనకు ఎవరి సర్టిఫికేట్ అవసరం లేదని కామెంట్ చేశారు. ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పని చేస్తానని.. తనకు ఏ శాఖ ఇవ్వాలో సీఎం నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఎవరో చేసిన కామెంట్స్‌కు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించేందుకు మంత్రి అజారుద్దీన్ నిరాకరించారు.అదేవిధంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గోకవరం జి.కొత్తపల్లి పీహెచ్‌సీపై జిల్లా వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీ

వరద ప్రభావిత ప్రాంతాల్లో గృహదర్శనాల ద్వారా వైద్య సేవలు అందించాలన్న సూచన




**గోకవరం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు గోకవరం మండలం జి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్‌సీ) పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తిరన్ ఆయనతో పాటు పాల్గొన్నారు.

**తనిఖీ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ**

ఇటీవలి వరదల ప్రభావంతో పలు గ్రామాల్లో నీటి కాలుష్యం, వైరల్ జ్వరాలు వ్యాపించే అవకాశం ఉంది. అందువల్ల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలి” అని ఆదేశించారు.

**అలాగే, ఆయన ఎంపీహెచ్‌ఏ (మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్) కు సూచిస్తూ**

మీ పరిధిలో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న క్లోరినేషన్ పనులను తరచుగా పరిశీలించండి. సంబంధిత లాగ్ బుక్‌లను తనిఖీ చేసి, నీటిలో క్లోరిన్ స్థాయి (పి.పి.ఎం) సరైన మోతాదులో ఉందో లేదో నిర్ధారించాలి” అన్నారు. తదుపరి ఆయన కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న కొత్త పి.హెచ్‌సీ భవనాన్ని పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అంతేకాకుండా, స్థానిక హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ (హెచ్. డబ్ల్యు.సి) ను కూడా తనిఖీ చేసి, అక్కడ అందిస్తున్న ప్రాథమిక వైద్య సేవలు, మందుల సరఫరా, రికార్డు నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ జాన్సన్ రాజు, ఎంపీహెచ్‌ఈఓ బి.రాజు, హెచ్‌వీ రాజేశ్వరి, ఎంపీహెచ్‌ఏలు శ్రీను, పవన్, రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతా కార్యక్రమాలకు శ్రీకారం ఎంపీటీసీ వంశి కుంజం నేతృత్వంలో డ్రై ఫ్రైడే కార్యక్రమం




**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని కన్నవారం గ్రామంలో డ్రై ఫ్రైడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం పాల్గొని గ్రామ పరిశుభ్రతా చర్యలకు ముందుండారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామం పరిశుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుని బాధ్యత అని, తుపాన్ తీవ్రత తగ్గిన నేపథ్యంలో మళ్లీ గ్రామ శానిటేషన్ పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులలో బ్లీచింగ్ పౌడి, యాంటీ లార్వా మందు పిచికారీ చేయించారు. అలాగే, ఉపాధి హామీ పథకం కింద తవ్వి వదిలేసిన ఇంకుడుగుంటలను పూడ్చివేయాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌కి ఆదేశించారు. ప్రజలకు హానికరంగా మారే పనులు అలా ఉండకూడదని సూచించారు. తదుపరి, ఆయన స్థానిక ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, విద్యార్థుల హాజరు, పాఠశాల భోజన నాణ్యత, బాత్రూమ్ పరిశుభ్రత అంశాలను సమీక్షించారు. బాత్రూమ్‌లలో కూడా యాంటీ లార్వా మందు పిచకారి చేయించగా, పాఠశాల భవనాన్ని పరిశీలించి, పాఠశాలకు అడిషనల్ క్లాస్‌రూమ్ మంజూరైన విషయాన్ని గుర్తుచేసి, పనులు త్వరగా ప్రారంభమయ్యేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మసుహాసిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామసిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




**ఏలేశ్వరం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం ల మత్స్య,రెవిన్యూ, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత్స్యకారుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొంథా తుఫాన్ కారణంగా వారంరోజులపాటు మత్స్యకారుల చేపల వేటకు అంతరాయం ఏర్పడ్డ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలకు అండగా నిలిచింది, ఏలేశ్వరం మండల పరిధిలో సుమారు 410 మంది మత్స్యకారులకు ఒకొక్కరికి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందజేశారు. వేటకు వెళ్లి ప్రాణాల కోల్పోయిన కుటుంబాలకు చెక్కులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ ముంథా తుఫాన్ ప్రభావంతో పలు కుటుంబాలకు నష్టం వాటిల్లిందని అన్నారు ముఖ్యంగా మత్స్యకారులు వారం రోజులపాటు ఉపాధి లేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు వారి కష్టాలను గుర్తించి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసు, మండల మత్యశాఖ అధికారి రాజేంద్ర, తాసిల్దార్ కుసరాజు,యం యస్ ఓ, కే.రవి,మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి, ఎండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ,రాయుడు వైబోగుల సుబ్బారావు, నాయకులు బుగతా శీను,కర్రోతి గాంధీ,నూకతాటి ఈశ్వరుడు, పాలివేల శ్రీనివాస్, జిగటాపు సూరిబాబు, పెంటకోట శ్రీధర్, తదితర కూటమి నాయకులు, అధికారులు,మత్స్యకారుల కుటుంబాలు పాల్గొన్నారు.

# వాహనదారులు తస్మాత్ జాగ్రత్త సుమీ!

కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉందని వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణాలు కొనసాగించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూనర్సీపట్నం చింతపల్లి వెళ్లే రహదారిలో కొండ చరియలు పడే ప్రమాదం ఉందని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలకు కొనసాగిస్తూ ఉంటారని వర్షాలు నేపథ్యంలో కొండ చరియలు పడి ప్రమాదం ఉందని ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. వాహనదారులు రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. అలాగే మండలంలో ఏ ప్రాంతంలోనైనా ఎటువంటి సంఘటనలు జరిగిన కొయ్యూరు పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని ప్రధానికాన్ని కోరారు

# సీపీ బ్రౌన్ సేవలు ఆదర్శనీయం



**త్రిపురాంతకం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** సీపీ బ్రౌన్ సేవలు ఆదర్శనీయమని, ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నవంబర్ 10 తేదీన నిర్వహించాలని ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని ఐఎస్ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ, 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సంస్థ శ్రీశ్రీ కళావేదిక, ఆ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1825 ప్రాంతాల్లో దాదాపు అంధకారం కప్పివేయబడివున్న తెలుగుకు వెలుగులు నింపి, నేటి వైభవానికి కారణభూతుడైనవాడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్. తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు, బ్రౌన్ డిక్షనరీ ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తున్నామని, విదేశీయుడు అయినప్పటికీ తన జీతాన్ని, జీవితాన్ని తెలుగు భాషా సేవకే వెచ్చించిన సీపీ బ్రౌన్ గురించి నేటి తరానికి తెలియజేయాలని తెలిపారు.

# స్వదేశీ వస్తువులే ముద్దు విదేశీ వస్తువులు వద్దు” అంటూ విద్యార్థుల్లో చైతన్యం నింపిన కంబాల శ్రీనివాసరావు

స్వదేశీ ఆర్థిక శక్తి జాతీయ గర్వానికి నాంది

కళాశాల అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

**గోకవరం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం “దేశం ఎదగాలంటే మనమే ముందుకు రావాలి, స్వదేశీ వస్తువుల వినియోగం మన ఆర్థిక బలం” అని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఆధ్వర్యంలో “ఇంటా స్వదేశీ %-% ప్రతి ఇంటా స్వదేశీ” అనే అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన శ్రీనివాసరావును కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కళాశాల అభివృద్ధి కోసం ఆయన ప్రకటించిన లక్ష రూపాయల విరాళం విద్యార్థులు, సిబ్బందిలో హర్షాన్ని నింపింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాసరావు అన్నారు స్వదేశీ వస్తువులు వాడితే మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. విదేశీ వస్తువులు వాడితే వాళ్ల దేశం అభివృద్ధి చెందుతుంది. మన దేశ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక వ్యాపారులు, కార్మికులు, పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.”

**విద్యార్థులకు ఆరోగ్యంపై చైతన్యం కల్పిస్తూ**

సాఫ్ట్ డ్రింక్స్ తాగడం మానుకోండి. వాటిలో హానికరమైన రసాయనాలు ఉంటాయి. దాని బదులుగా మజ్జిగ, కొబ్బరి నీరు తాగండి ం అవి శరీరానికి పోషకమైనవి, ఆరోగ్యకరమైనవి,” అని సూచించారు.



**అదేవిధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ**

ప్రతిరోజూ కొత్తగా ఆలోచించడం నేర్చుకోండి. జ్ఞానం పెంపొందించుకోండి. నిన్న మనం ఏ స్థాయిలో ఉన్నామో, ఈ రోజు ఎక్కడున్నామో, రేపు ఎక్కడ ఉండాలో ఆలోచించండి. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, కృషి విజయానికి కీలకం,” అన్నారు.

**దేశ అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించుతూ**

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం పదవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ నుంచి ఐదవ స్థానానికి ఎదిగింది. త్వరలో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలుస్తుంది. దేశ రక్షణ, స్వావలంబనలో మనం ముందంజలో ఉన్నాం,” అని చెప్పారు. తదుపరి ఆయన “ఇంటా స్వదేశీ %-% ప్రతి ఇంటా స్వదేశీ” స్టిక్కర్లను విద్యార్థులకు పంపిణీ చేసి, స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం నుండి దేవీచౌక్ వరకు స్వదేశీ వస్తువుల వినియోగం పై చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్నదొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మణికంఠ, మళ్ల అధిశేషు, గని రాజు, దుర్గారావు, మందపాటి సతీష్, నండూరి దుర్గారావు, పలకం శెట్టి శ్రీను, కేబుల్ రాజు, బాతు ఆనంద్, హర్ష, చందు మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు రహస్య సర్వే పత్రాలను చూపిస్తున్న గిరిజనులు



గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి “చిన్నయ్య పడాల్”

**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంపు స్టోరేజ్ బాధిత గిరిజనులు నాయకులు పైన క్రిమినల్ కేసులు పెడతామని అల్లూరు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వాక్యాలను వెనక్కి తీసుకోవాలని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు కన్వీనర్, బోనంగి చిన్నయ్య పడాల్, కో కన్వీనర్ వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ జిల్లా కలెక్టర్ ను కోరారు, ఎర్రబొమ్మల పంచాయతీ, ఏర్నా పల్లి గ్రామంలో ప్రాజెక్టు బాధిత గిరిజనులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన అల్లూరి జిల్లా కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంప్ స్టోరేజ్ ల నిపుణుల కమిటీతో జిల్లా కలెక్టర్ సమావేశం అయిన విషయం అందరికి తెలిసిందేనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టులు పేరుతో పోరాటాలు చేయడాన్ని తప్పుబడుతూ పాల్గొంటున్న నాయకులు మీద క్రిమినల్ కేసులు పెడతామని పత్రికల ముఖంగా జిల్లా ఎస్పీ పక్కన పెట్టుకొని జిల్లా కలెక్టర్ అనడాన్ని తప్పు పట్టారు, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 భూ బదలాయింపు చట్టం ఉన్నప్పటికీ గిరిజన ప్రాంతంలో ఉన్న భూభాగమంతా ఖనిజాలు ప్రాజెక్టుల పేరుతో తమ కళ్ళముందే ఆదివాసులు భూములు కోల్పోతున్నప్పుడు రక్షించుకోవలసిన బాధ్యత చాటి గిరిజనులకుగా మాకు లేదా అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ హక్కు ఉందని ఆదాని నవయుగ షిరిడి సాయి ఎలక్ట్రికల్ ప్రైవేట్ కంపెనీలకు జీవోలు ఇచ్చి రహస్యంగా సర్వే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు, కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా స్థానిక గిరిజన ఉపాధి చూపిస్తామని పత్రికాముఖంగా హామీ ఇచ్చారని మా ప్రాంతంలో మా ఉద్యోగాలే మాకు లేనప్పుడు ప్రైవేట్ కంపెనీలకు ఉద్యోగాలు వస్తాయా అని అడిగారు, పోలవరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు ఎత్తు తగ్గించాలని గిరిజనులు ఎన్ని పోరాటాలు చేసిన ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని ఇప్పుడు వరదలు వస్తే పోలవారం బాధిత గిరిజన గ్రామాలన్నీ నీట ములుగిన విషయాలు మన కంటికి కనబడలేదా అని అన్నారు, దేశవ్యాప్తంగా ఆదివాసిలు ప్రాజెక్టులు, డాములు, ఖనిజాలు పేరుతో తమ భూభాగం విడిచి 50 శాతం మంది గిరిజనులు వలసలు వెళ్లిపోవలసి వచ్చిందని అలాగే ఒరిస్సాలో మాచ్ కాండ్ పవర్ ప్రాజెక్టు కట్టినప్పుడు ఆనాడు ఉన్న దేశ ప్రధాని ఇందిరాగాంధీ చింతపల్లి మండలం తాజంకి ప్రాంతంలో తీసుకువచ్చారని గుర్తు చేశారు, అనంతగిరి అరకు హుకుంపేట చింతపల్లి జికె వీధి కొయ్యూరు మండలాల్లో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ పంపు స్టోరేజీలు గిరిజన చట్టాలు హక్కులకు పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నాయని మండిపడ్డారు, చట్టాలు హక్కులు కాపాడవలసిన కలెక్టరే పోరాటాల పైన ఉద్యమాల పైన బెదిరింపులకు దిగి క్రిమినల్ కేసులు పెడతామనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, మాట్లాడి మాట్లాడే స్వేచ్ఛ రాజ్యాంగం తమకు కల్పించిందని ఆ స్వేచ్ఛ తోనే ఈ ప్రాంతంలో ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు, అప్పుడుఉమ్మడి జిల్లా ఉన్న కలెక్టర్లు అందరూ గిరిజనులు అంటే చాలా అభిమానించే వాళ్ళని వినతి పత్రాల రూపంలో సమస్యలు తీసుకువెళ్లినప్పుడు చాలా ఆనందపడి సమస్యలు పరిష్కారం చేసే వాళ్ళని అటువంటి మంచి తనం ఈ కలెక్టర్ కూడా ఉండాలని తము కోరుకుంటున్నామని అన్నారు, గతంలో ఉన్న కలెక్టర్ సుమిత్ కుమార్ కూడా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు పైన గిరిజనులు కల్లు కప్పి దాటవేసే సమాధానం ఇచ్చారని అన్నారు, ఇప్పుడు 459 పేజీల ఫైనల్ పిజిబుల్ రిపోర్ట్ తయారు చేసేసారని అన్నారు, గిరిజనుల పైన ఉద్యమకారుల పైన కలెక్టర్ వ్యాఖ్యలకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, ఇప్పటికే గిరిజన ప్రాంతంలో 1/70 భూ భాదలయిపుచట్టం రక్షణ లేకుండా పోయిందని, జీవో నెంబర్ 3రద్దు కావడంతో చేతికి అందవలసిన ఉద్యోగాలు మొత్తం పోయాయని, ఇప్పుడు గిరిజనులు బతుకుతున్న భూములలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పంపు స్టోరేజ్ ల పేరుతో గిరిజనులకు తమ భూభాగం నుంచి గెంటివేసే కుట్ర జరుగుతుందని రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజలంతా ఒక తాటి మీదకు వచ్చి పోరాటమే మన మార్గమని బయట సమాజానికి చాటి చెప్పాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మలు సర్పంచ్,లోత పండయ్య, ఉపసర్పంచ్, సెగ్గె సోమరాజు, తంబీలి బాబురావు, పాంగి కామరాజు.

# హక్కుల కోసం పోరాడిన ఆదివాసి మహిళపై కక్షపూరిత చర్యలు వైరామవరం ఘటనపై ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం

**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం మండలం ఆదివాసి హక్కుల కోసం పోరాడినందుకు ఒక ఆదివాసి మహిళను వేధింపులకు గురిచేసిన దారుణ ఘటన వైరామవరం మండలంలో చోటుచేసుకుంది. తాను న్యాయం కోరినందుకే జీవనోపాధి కోల్పోయిన ఈ సంఘటనపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్రంగా స్పందించారు. వైరామవరం గ్రామానికి చెందిన లండా శారదా దేవి అనే ఆదివాసి మహిళ ఒక ఆదివాసి కుటుంబంపై నాన్%-%ట్రైబల్స్ దాడి చేస్తుండగా వారిని అడ్డుకుని ప్రశ్నించడంతో, స్థానిక నాన్%-%ట్రైబల్స్, రెవెన్యూ, పోలీసు అధికారులు కక్ష కట్టి ఆమెపై తప్పుడు కేసులు పెట్టారని పరిషత్ వెల్లడించింది. శారదా దేవి జీవనోపాధిగా నడుపుతున్న గ్యాస్ గోడౌన్‌ను అధికారులు అక్రమంగా సీజ్ చేయడం, ఆమెను భయపెట్టేందుకు నాన్%-%ట్రైబల్స్ ద్వారా పునరావృత దాడులు జరిపించడం తీవ్రంగా ఖండించదగ్గ చర్యలని పేర్కొంది.

**కుంజా శ్రీను మాట్లాడుతూ**

1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్%-%ట్రైబల్స్ నిర్మించిన అక్రమ కట్టడాలు తొలగించాలని శారదా దేవి నిరంతరం డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తోంది. ఆమె ధైర్యాన్ని తగ్గించడానికి నాన్%-%ట్రైబల్స్, స్థానిక అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఇది ఆదివాసి హక్కులపై నేరుగా దాడి



చేయడమే” అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2023లో ఒక ఆదివాసి కుటుంబంపై దాడి చేసి వారి పూరిగుడిసెను కూల్చివేయడంతో, శారదా దేవి ఆ దాడిని ఖండించి బాధితుల పక్షాన నిలిచారు. ఆ తర్వాత నుండి ఆమెపై దాడులు, బెదిరింపులు, తప్పుడు కేసులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల గురువారం కూడా ఆమెపై కొందరు మహిళలను రెచ్చగొట్టి దాడి చేయించారని, అయినప్పటికీ పోలీస్ విభాగం చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. బాధితురాలు వైరామవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. తాజాగా, శారదా దేవి జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్లకు ఫిర్యాదు సమర్పించిందని



చెప్పారు. అదేవిధంగా జిల్లా ఎస్పీకి కూడా వాట్సాప్, మెయిల్, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు పంపినట్లు పేర్కొన్నారు.

**కుంజా శ్రీను తెలిపారు**

ఈ వ్యవహారంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర స్థాయిలో విచారణ చేసి, బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది. దాడులు జరిపించిన నాన్ % - % ట్రైబల్స్‌పై, కక్షపూరితంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ%-%పోలీస్ అధికారులపై రాష్ట్ర డిజిపి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జాతీయ కమిషన్లకు నేరుగా ఫిర్యాదు చేస్తాం” అని హెచ్చరించారు.

**ఆయన మరోసారి హెచ్చరిస్తూ**

హక్కుల కోసం ప్రశ్నించే ఆదివాసులపై కక్షపూరిత చర్యలు తీసుకోవడం ప్రభుత్వ యంత్రాంగానికి తగదు. ఈ దుర్మార్గ చర్యలకు పాల్పడిన అధికారులు తగిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుంది” అని స్పష్టం చేశారు. కుంజా శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆదివాసి సంక్షేమ పరిషత్

# దేశ సమైక్యతకు ప్రాణాలర్పించిన ఇందిర..

-బాలేపల్లి ఆధ్వర్యంలో జాంపేటలో ఘన నివాళులు

**రాజమహేంద్రవరం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** దేశ రక్షణ, సమైక్యతకు గాంధీ, నెహ్రూ కుటుంబాలు ఎల్లప్పుడూ కృషిచేసాయని, ఇందిర, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను సైతం అర్పించారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ కొనియాడారు. భారతరత్న, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక జాంపేట వంతెన వద్దనున్న ఆమె విగ్రహానికి బాలేపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. బ్యాంకుల జాతీయికరణ, రాజాభరణాల రద్దు, 20 సూత్రాల పథకం అమలు వంటివి దేశ చరిత్రలో నిలిచిపోయాయన్నారు. అటువంటి గాంధీ, నెహ్రూ కుటుంబాలను నేడు బీజేపీ ప్రభుత్వం దేశ ద్రోహులుగా చిత్రీకరించేందుకు కుట్రలు చేయడం దారుణమన్నారు. ఉక్కు మహిళగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ వాది అని,



ఆయన ఉప ప్రధాని పదవిని కూడా నిర్వహించారన్నారు. మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, లక్షల ఎకరాల్లో పంట నాశనం అయ్యిందని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. కొత్తరుణాలు, ఎరువులు, విత్తనాలు ఉచితంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబాల కృషి వల్లనే నేడు దేశం ఈ విధంగా ఉందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముస్లింకి మంత్రి పదవి



ఇస్తుంటే బీజేపీ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మతతత్వ పార్టీగా ముద్రవేసుకున్న బీజేపీ తీరును అందరూ గ్రహించాలన్నారు. సీనియర్ నాయకుడు బెజవాడ రంగారావు మాట్లాడుతూ దేశ సేవకు ప్రాణాలర్పించిన ఇందిర గాంధీ త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి సైతం ఇందిరా గాంధీని ప్రశంసించారన్నారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, కాంగ్రెస్ నాయకులు చింతాడ వెంకటేశ్వరరావు, చామర్తి లీలావతి, పట్నాల శ్రీనివాస్, నల్లా వీర్రాజు, గట్టి నవతారకేష్, కాటం రవి, బత్తిన చంద్రబాబు, యిజ్జరౌతు సత్యనారాయణ, యాళ్ల మాచరయ్య, తాడి సూరిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 01-11-2025

# ఎస్ టి కమిటీల నియామకాల్లో అన్యాయం.. సీనియర్ నేతల పట్ల అవమానం!










## దేవీపట్నం మండలంలో టీడీపీ అంతర్గత కలహాలు

### వెల్లువెత్తిన సీనియర్ నేతల ఆవేదన

**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో టీడీపీ అనుబంధ సంఘాల ఎస్ టి కమిటీల నియామకాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎస్ టి టీడీపీ సీనియర్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా, అనుబంధ కమిటీలను ప్రకటించిన దేవీపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు నిర్ణయాన్ని పార్టీ సీనియర్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ చర్య ఎస్ టి సీనియర్ నాయకుల పట్ల జరిగిన అవమానకర సంఘటన అని పాముగండి టీడీపీ సీనియర్ నాయకుడు చవలం రామన్నదొర, మాజీ ఎం పి టి సి మాజీ సర్పంచ్ మామిడి సీతమ్మ, సీనియర్ నేతలు కోసు బాపనమ్మ, చవలం వీరాస్వామిదొర, చవలం గంగన్నదొర (వైస్ సర్పంచ్), చవలం బాపనమ్మ, కోసు అబ్బాయిదొర, కోసు లక్ష్మీ తదితరులు తీవ్రంగా విమర్శించారు. ఎస్ టి కమిటీలలో సమన్వయం లేకపోవడంపై లోతుపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చవలం రామకృష్ణదొర సోషల్ మీడియా గ్రూపుల్లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, అతనికి మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు ఫోన్ చేసి బెదిరించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. మీడియా మిత్రులను కూడా బెదిరించారని ఎస్ టి నాయకులు తెలిపారు. చవలం రామకృష్ణదొర సత్యం మాత్రమే మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదు. ఎస్ టి నాయకులంతా ఆయనతో ఉన్నాం" అని సీనియర్ నేతలు స్పష్టం చేశారు.

**మాజీ ఎం పి టి సి,మాజీ సర్పంచ్ మామిడి సీతమ్మ మాట్లాడుతూ**

నేను పార్టీ పుట్టినప్పటి నుండి టీడీపీ పతాక కింద ప్రజా సమస్యల కోసం పోరాడాను. ప్రజలు నన్ను సర్పంచ్‌గా, ఎం పి టి సిగా గెలిపించారు. అలాంటి నన్ను, చవలం రామన్నదొర వంటి సీనియర్ నేతలను విస్మరించి, వైసీపీ నుంచి వచ్చిన వ్యక్తిని ఎస్ టి కమిటీ అధ్యక్షుడిగా నియమించడం న్యాయం కాదు. ఇది పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధం."

**ఆమెతోపాటు సీనియర్ నేతలు హెచ్చరిస్తూ**

ఇకనైనా పార్టీ నాయకత్వం సీనియర్ కార్యకర్తలను గౌరవిస్తూ పక్షపాతం లేకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలి. లేనిపక్షంలో గిరిజన ప్రాంతాల్లో ఎస్ టి సీనియర్ నేతలకే మండల అధ్యక్ష పదవులు ఇవ్వాలనే డిమాండ్‌ను మేము ముందుకు తీసుకెళ్తాం" అన్నారు. మేము ఎవరి మీద వ్యక్తిగత విరోధం పెట్టుకోలేదు. కానీ తప్పుడు నిర్ణయాలను మేము అంగీకరించలేము. మేము మౌనం పాటిస్తే మా గిరిజనుల మనుగడ ప్రమాదంలో పడుతుంది" అంటూ మామిడి సీతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

# తుఫాను బాధితుల పక్కన నిలుస్తాం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి





## మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించిన శిరీష దేవి రైతులకు భరోసా

**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి బాధితుడిని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి భరోసా ఇచ్చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలను ఆమె శుక్రవారం స్వయంగా పర్యవేక్షించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో శిరీష దేవి పెద్ద భీంపల్లిలో మినుము పంట వేసి నష్టపోయిన ప్రగడ దిగేశ్వరరావు, గేదెల సుబ్బారావు పంట పొలాలను సందర్శించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. తరువాత ఇందుకూరుపేట గ్రామంలో కొత్తపల్లి వీరభద్రం, కొత్తపల్లి చిత్తబ్బాయి, పోతుల గంగాజలం పంటలను చూసి రైతులను ఓదార్చారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె**

తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికి ఎలాంటి తారతమ్యం లేకుండా ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాను. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తాను," అని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది సూచనలను పాటించి ఆరోగ్యకరంగా జీవించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల్లో అన్ని పార్టీ నాయకులు ముందువరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మాగపు బాబురావు, ఏ ఎం సి డైరెక్టర్ జొన్నల రాంబాబు, తెలుగు యువత నాయకులు జొన్నల శ్రీనివాస్ కుమార్, దాకారపు సత్యనారాయణ, మహిళా నాయకులు కె. పోచమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మాజీ మండల అధ్యక్షులు మధుసూదనరావు, తైలం గంగాధర్, రైతు విభాగం అధ్యక్షుడు సారపు రాంబాబు, బీసీ విభాగం అధ్యక్షుడు ముచ్చు త్రిమూర్తులు, అడబాల వీరభద్రం, ఈత శివాజీ, చంద్రశేఖర్ (పండు), సిద్ధ వాసు, పాలపాటి నాగేశ్వరరావు, కొమరం రామకృష్ణ, కాంచెట్టి శ్రీను, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శారపు రాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు కారం తమ్మన్న దొర, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ సాల్మన్ రాజు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు పోరాటం ఆగదు

చంద్రబాబు పనిగంటల పెంపు

నిర్ణయం వెనక్కు తీసుకో

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజమండ్రి, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** బ్రిటీష్ పాలనలోనే కార్మిక హక్కుల కోసం, చట్టాలు కోసం పోరాడిన ఏఐటీయూసీ అన్ని హక్కులు సాధించందని కానీ నేడు మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు వచ్చి కార్మికులకు ద్రోహం చేస్తుందని అవి రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు,సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని రాజమండ్రిలో జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల, మునిసిపల్ వర్కర్స్ యూనియన్, పేపర్ మిల్, గోల్డ్ స్పాట్, తదితర ప్రాంతాలలో జెండాలను మధు కె రాంబాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మధు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదం ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




ఏఐటీయూసీ నాయకులు సప్ప రమణ, నల్ల రామారావు, రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, పి దేముడు బాబు, రెడ్డి వెంకటరావు సత్యనారాయణ, రాజు హరినాథ్ వేణు, డి దుర్గమ్మ, గిరి కాకి శారద తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.....



# బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఆర్థికసహాయం

## ఎమ్మెల్యే దివ్యముఖ్యమంత్రిసహాయనిధి చెక్ పంపిణీ



**వెలమకొత్తూరుపంచాయతీ అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రివర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు పెద్దాయన శ్రీ యనమలరామకృష్ణుడు మరియు గౌరవ శాసనసభ సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి యనమలదివ్య అధ్యక్షతన పలువురు సీనియర్ ముఖ్య నాయకుల సమక్షంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికంగా ఆదుకున్నారు. దీనిలో భాగంగా వెలమ కొత్తూరు పంచాయతీ కూటమి నేతలైనటువంటి తమరాన సత్యనారాయణ తమరాన రామకృష్ణ తమరాన వరలక్ష్మి బోజంకి అప్పారావు సిఫారసుల మేరకు దీర్ఘకాలికంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గండి సత్యనారాయణ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రియతమ అధినేత్రి శ్రీమతి దివ్య చొరవతో ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండి అప్పలనాయుడు తమరాన రామకృష్ణ (ఎల్ఐసి) మరియు పలువురు పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు మరియు బాధిత కుటుంబికులతో సహా పెద్దాయన ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి.

చింతూరు సిఐ గోపాల కృష్ణ






**చింతూరు డివిజన్ న్యూస్ యర్రం కాశి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రీయ ఎక్త దివస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా శుక్రవారం చింతూరులో 2కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడుతూ దేశాన్ని ఏకంగా చేసిన లోహపురుషుడని ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సామాజిక సామరస్యం, జాతీయ భద్రత కాపాడుకోవడంలో ఆయన చేసిన పాత్రను వివరించారు. యువత ఐక్యత, సమగ్రత ప్రజాసేవ ల ప్రేరణను పటేల్ జీవితం నుండి పొందాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత గూర్చి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్. పి దివాకర్, ఏ ఎస్ ఐ దొర, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్, ఏఎన్ఎస్ పార్టీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ అధికారులతో సమీక్షా నిర్వహించిన ఎమ్మెల్యే సత్యప్రభ

## నష్టపోయిన ప్రతి రైతుకి ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సాయం చేరేలా అధికారులను నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు




**ప్రత్తిపాడు అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో ఈరోజు ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో చోటుచేసుకున్న నష్టాలపై వివిధ శాఖల అధికారులు వివరమైన నివేదికలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఇళ్లు పాక్షికంగా, కొన్నిచోట్ల పూర్తిగా ధ్వంసమయ్యాయి. వందల ఎకరాలలో వరి, ప్రత్తి వంటి ఆహార మరియు వాణిజ్య పంటలు ,అరటి, బొప్పాయి, జీడిమామిడి వంటి ఉద్యాన పంటలు, కూరగాయ పంటలు కూడా ఈదురుగాలులు, వర్షాల కారణంగా దెబ్బతిన్నవి. ఎమ్మెల్యే సత్యప్రభ ఇప్పటికే వివిధ గ్రామాలలో పడిపోయిన ఇళ్లు, నీటమునిగిన పంటలు, ఏలేరు జలాశయం వద్ద వచ్చిన వరదనీరు, విద్యుత్ సమస్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ క్రమంలో అర్ధరాత్రి వరకూ పనిచేస్తూ తుఫాన్ బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు.సమీక్షా సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు మాట్లాడుతూ, మహిళా ఎమ్మెల్యే అయినప్పటికీ సత్యప్రభ అత్యంత సమర్థవంతంగా, కష్టకాలంలో ప్రజల కోసం శ్రమించిన తీరు అభినందనీయమని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబం, ప్రతి రైతు వరకు ప్రభుత్వ సహాయం చేరేలా చూడాలని, అధికారులు మరింత సమగ్రంగా నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కష్టకాలంలో అద్భుతంగా పనిచేసిన నియోజకవర్గ ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులను ఎమ్మెల్యే అభినందించి, శాలువాలతో సత్కరించారు.

# గిరిజన విద్యార్థుల కోసం సైకిళ్ల పంపిణీ చేయాలంటూ జనసేన మండల కమిటీ వినతి



**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన దేవీపట్నం మండలంలో గిరిజన మరియు గిరిజనేతర విద్యార్థుల కోసం ప్రభుత్వం సైకిళ్లు పంపిణీ చేయాలని జనసేన మండల కమిటీ వినతి తెలియజేసింది. మండల పర్యటనలో పాల్గొన్న రంపచోడవరం శాసనసభ్యులు శిరీష దేవి ద్వారా ఈ వినతిని గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని జనసేన నాయకులు కోరారు.

**మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ,**

"పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాల్లో దేవీపట్నం మండలం ప్రధానమైనది. ఇక్కడి 44 గ్రామాల ప్రజలు గత ప్రభుత్వ కాలంలో బ్యాక్‌వాటర్ ప్రభావంతో పునరావాస కేంద్రాలకు తరలించబడ్డారు. ఈ పునరావాస కాలనీల్లో నివసిస్తున్న విద్యార్థులు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు చేరుకోవడానికి మూడు నుండి ఏడు కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని తెలిపారు. అలాగే, "టీడీపీ పాలనలో పూర్వంలో విద్యార్థులకు సైకిళ్లు అందజేయడం వల్ల చదువు పట్ల ఆసక్తి పెరిగింది, హాజరు శాతం మెరుగుపడింది. అయితే ఆ పథకం నిలిచిపోయింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు తిరిగి సైకిళ్లు పంపిణీ చేస్తే, అది విద్యారంగానికి దోహదం అవుతుంది" అని అన్నారు.

**జనసేన నాయకులు ఈ సందర్భంలో మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేస్తూ,**

"దేవీపట్నం మండలం, గోకవరం మండలం, జగ్గంపేట నియోజకవర్గంలోని కృష్ణుడుపాలెం పునరావాస కాలనీ మరియు ఇందుకూరుపేట పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైకిళ్లు అందజేయవలసినదిగా కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కర్రి మహేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, సీనియర్ నాయకులు మట్టా సందీప్ నాయుడు, ఐనవిల్లి భద్రం, కోండ్ల సురేష్ రెడ్డి, పి.ఎన్. మూర్తి, తాటి రాజేష్, కుంజ చింటూ, మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు




**దేవనకొండ, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** దేశ ఐక్యతకు ప్రతీక, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశానికి తొలి ఉపప్రధాని, హోం మంత్రి అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతిని దేవనకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని చిట్టెం చిన్నయ్య గారు, లాయర్ రమేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రొఫెషన్ ఎస్సై నరేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ఆరంభంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ ఐక్యతలో ఆయన పాత్రను స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు. చిట్టెం చిన్నయ్య గారు మాట్లాడుతూ ు "సర్దార్ పటేల్ కేవలం రాజకీయ నాయకుడు కాదు, భారతదేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన 'ఐక్య భారత తండ్రి'. ఆయన స్ఫూర్తి ప్రతీ భారతీయుడికి మార్గదర్శకం కావాలి," అన్నారు. లాయర్ రమేష్ గారు మాట్లాడుతూ, "ఇనుపమనిషి పటేల్ ధైర్యం, దేశభక్తి, నాయకత్వం నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత బలపడుతుంది," అన్నారు. ప్రొఫెషన్ ఎస్సై నరేష్ గారు మాట్లాడుతూ, "దేశ భద్రత, ఐక్యత కోసం ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలి. పటేల్ కలల భారతం మనందరం కలిసి నిర్మించాలి," అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక యువత సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలతో సందడి చేశారు. ఈ వేడుకలో అనేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొని "జై సర్దార్ %-% జై భారత్" నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాన్ని మార్మోగించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేవనకొండ ప్రజలు దేశ ఐక్యతకు తాము అంకితమని సంకల్పం వ్యక్తం చేశారు.

## ఉట్ల గ్రామంలో పంటల పరిస్థితి పరిశీలన రైతుల సమస్యలపై దృష్టి సారించిన సాగర వి.వి. చిన్నాలు దొర





**రంపచోడవరం నియోజకవర్గం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఉట్ల గ్రామంలో ఈరోజు వరి మరియు పత్తి పంటల స్థితి పరిశీలన కార్యక్రమం జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావం కారణంగా పంటలకు సంభవించిన నష్టం, నీరు నిల్వ సమస్యలను ప్రత్యక్షంగా గమనించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు కలిసి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంలో రంపచోడవరం మండలం టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీ సాగర వి.వి. చిన్నాలు దొర పాల్గొని రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతుల పంటల్లో తలెత్తిన సమస్యలు, నేల తడిమైన పరిస్థితులు, వరిచేలు నేలమీద పడిపోవడం, నీరు నిల్వ వల్ల పంటలపై పడిన ప్రభావం గురించి ఆరా తీశారు. రైతులు పంటల సంరక్షణకు తగిన సలహాలు, తక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తూ, అవసరమైతే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పంటల పరిస్థితి మొత్తం సగటు స్థాయిలో ఉన్నప్పటికీ, కొద్ది ప్రాంతాల్లో తక్షణ నీటి పారుదల చర్యలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు వీరబాబు ముఖ్య పాత్ర పోషించారు. ఆయన పంటలపై నిర్వహించిన సమీక్షలో సాంకేతిక వివరాలు అందించి రైతులకు అవగాహన కల్పించారు.

## ఉపాధి హామీ కొత్త డిజిటల్ హాజరు..!

ఉపాధి హామీ పనుల హాజరులో అక్రమాలకు చెక్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రతినిధి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి హామీ కూలీల హాజరులో అక్రమాలను అరికట్టేందుకు ఈ కొత్త విధానం నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. హాజరు నమోదు కోసం ప్రధానంగా ఎన్ఎంఎంఎస్ , ఫేస్ ఆర్‌డీ యాప్ లను ఉపయోగిస్తారు. కూలీలు రోజుకు రెండు సార్లు (ఉదయం 8 గంటలకల్లా, మధ్యాహ్నం 4 గంటలకు) హాజరు నమోదు చేయాలి. ఫేస్ ఆర్‌డీ యాప్ ద్వారా గ్రూప్‌లో ఒకరిని ర్యాండమ్‌గా ఎంపిక చేసి, వారి ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా గ్రూప్ హాజరును గుర్తిస్తారు. ఈ కొత్త విధానం అమలు కోసం జిల్లాలో కూలీల ఈకేవైసీ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. నిజంగా పనికి వచ్చే కూలీలు నష్టపోకుండా ఉండేందుకే ఈ యాప్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల ప్రచారం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగడ్డలోని పలు డివిజన్ లలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ , పలువురు నాయకులతో కలిసి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి అనూహ్య స్పందన. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ప్రచారానికి వెళ్లి తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ కే వేసి తమ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

## దేశ సమైక్యతకు పాటుపడిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం- డా. సుధాకర్ గౌడ్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా దక్షిణ ప్రాంగణంలో జాతీయ సేవా పథకం యూనిట్ 5,6 ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు పాటుపడిన గొప్ప మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని స్వాతంత్ర్యానంతరం ఒక్క తాటిపైకి తెచ్చి భారతవదేశంగా ఏర్పాటుచేశారని అన్నారు. అందుకే ఆయన సేవలను గుర్తిస్తూ ఆయన స్మృతి అర్థం కామ్స్ విగ్రహాన్ని సబర్మతి తీరంలో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు ఆయన చేసిన సేవలను గుర్తించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని %చీూా% అధికారులు డా.అంజయ్య బందెల, డా. హరిత లక్కరాజు లు అధ్యాపకులు విద్యార్థులచే ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి , అధ్యాపకులు డాక్టర్ లలిత , హాస్టల్ వార్డెన్లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత ఏపీఆర్ఓ డాక్టర్ సరిత పిట్ల, అధ్యాపకులు డాక్టర్ నారాయణ డా .నరసయ్య , డా. రమాదేవి, దిలీప్, డా. శ్రీమాత , డా. ఆఫ్రీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళిలు అర్పించిన : కాంగ్రెస్ శ్రేణులు..!!



**చండూరు అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు మండలం ఉదయం చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా చండూరు మండలం బంగారిగడ్డ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివళిలు అర్పించడం జరిగింది. చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ..వారి సంస్కరణలు వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి యొక్క దారిలో నడవాలని సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, అంగడిపేట తాజా మాజీ సర్పంచ్ నలగంటి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లెట్ల మారయ్య,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెటూరు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోటి చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి వివాహ ఆహ్వాన పత్రిక.

కుమారుడి వివాహానికి ఆహ్వానించినా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...



**వలిగొండ అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శుక్రవారం తన నివాసంలో కలిసి. తన కుమారుడు శ్రీరామ్ రెడ్డి నవంబర్ 7 శుక్రవారం రోజున న హైదరాబాదులోని హైటెక్స్ లో జరిగే వివాహానికి కుటుంబ సభ్యులు అందరూ తప్పకుండా హాజరు కావాలని పత్రికను అందజేశారు.

# శంషాబాద్‌లో భరోసా కేంద్రాన్ని డిజిపి బి. శివధర్ రెడ్డి, ఐపిఎస్‌లు ప్రారంభం






17 పోలీస్ స్టేషన్ పరిమితులను కవర్ చేయడానికి సేవలు..

**రంగారెడ్డి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, బిసైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శంషాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను శుక్రవారం శివధర్ రెడ్డి, ఐపీఎస్, మహిళా భద్రతా విభాగం ఏడీజీపీ చారు సిన్హా, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగేష్ గౌతమ్, ఐపీస్ డీసీపీ, రాజేంద్రనగర్) పాల్గొన్నారుబీ శ్రీమతి షేక్ సలీమా, ఐపీస్, ఎస్ పి ఉమెన్ సేఫ్టీ వింగ్, తెలంగాణ బి.రాజేష్, శంషాబాద్ జోన్ డీసీపీబీ కె. సృజన, డిసిపి, సైబరాబాద్ ఉమెన్ %డ% చిల్డ్రన్ సేఫ్టీ వింగ్. కృష్ణ ప్రసాద్, ఏసీపీ, వి.శ్రీకాంత్ గౌడ్, ఏసీపీ, శంషాబాద్‌బీ కె.బాలరాజు, ఎస్హెచ్ఓ , రాజీయా పోలీస్ స్టేషన్‌బీ బి. జేమ్స్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, యాదియా, ఏ హెచ్ టి యూ ఇన్స్పెక్టర్.శిక్షణ పొందిన మహిళా సిబ్బందిచే నిర్వహించబడే ఈ కేంద్రం, న్యాయ సహాయం, వైద్య సహాయం, మానసిక సలహాలు బాధితులకు ప్రత్యేకించి పోక్సో చట్టం పరిధిలోకి వచ్చిన వారికి ప్రభుత్వ పరిహారంతో సహా సమగ్రమైనసమీకృత మద్దతును అందిస్తుంది. శంషాబాద్ భరోసా కేంద్రం రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంషాబాద్, ఆర్‌జీఐఏ, కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్, కొందుర్గ్, చౌదరిగూడ, కేశంపేట, కేశంపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్‌ల పరిధిలోని 17 పోలీస్ స్టేషన్ల పరిధిలో సేవలందిస్తుందితలకొండపల్లి.శంషాబాద్ భరోసా సెంటర్‌లో రిసెప్షనిస్ట్, సెంటర్ కోఆర్డినేటర్-కమ్-అడ్మినిస్ట్రేటర్, లీగల్ కౌన్సెలర్, ఇద్దరు కౌన్సెలర్లు, సపోర్టర్ పర్సన్, ఏఎన్ఎం, అకౌంటెంట్‌లతో కూడిన ఎనిమిది మంది సభ్యుల బృందం ఉంది. అదనంగా, ఎస్ ఐ. ఏ ఎస్ ఐ బృందాన్ని పర్యవేక్షిస్తారు. డీజీపీ బిశివధర్ రెడ్డి, ఐపీస్, పేర్కొన్నారు. భరోసా కేంద్రాలు ఒక-స్టాప్ సంక్షోభ సహాయక వ్యవస్థలుగా పనిచేస్తాయని, న్యాయం, రక్షణ. భావోద్వేగ సంరక్షణను ఒకే పైకప్పు క్రింద అందజేస్తాయి. ఈ కేంద్రాలు బాధితులకు ప్రాథమిక ఫిర్యాదు దశ నుండి విచారణ, విచారణ పరిహారం ద్వారా మద్దతునిస్తాయని,సంక్షోభ సమయాలలో ఏ స్త్రీ లేదా బిడ్డ ఒంటరిగా లేదా నిస్సహాయంగా భావించకుండా చూసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. కేంద్రాన్ని స్థాపించడంలో సమిష్టి కృషిని ఆయన ప్రశంసించారు, మహిళలు. పిల్లలను రక్షించడానికి. కరుణ ప్రభావవంతమైన చొరవగా అభివర్ణించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో త్వరలో భరోసా కేంద్రాలను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు.తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్ 2016లో ప్రారంభించిన భరోసా చొరవ, హింస లేదా బాధల వల్ల బాధిత మహిళలు. పిల్లలకు సమన్వయంతో కూడిన పోలీసు, న్యాయ, వైద్య మరియు మానసిక మద్దతు ద్వారా ఒకే పైకప్పు క్రింద సమగ్ర సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం, 33 భరోసా కేంద్రాలు 24 జిల్లాలు.ఆరు పోలీసు కమిషనరేట్‌లలో పనిచేస్తున్నరు, ఇవి పట్టణ గ్రామీణ ప్రాంతాలలో బాధితులకు అందుబాటులో ఉండేలా చూస్తాయి. తెలంగాణ ప్రభుత్వం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మద్దతుతో తెలంగాణ పోలీసులు నిర్వహించే ఈ కేంద్రాలను మహిళా భద్రతా విభాగం పర్యవేక్షిస్తుంది. బాధితుల-కేంద్రీకృత పోలీసింగ్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ అభ్యాసంగా గుర్తింపు పొందింది, భరోసా మోడల్ కారుణ్య ఆధునిక పోలీసింగ్‌కు చిహ్నంగా కొనసాగుతోంది. సైబరాబాద్ పరిధిలో కేంద్రం మూడో భరోసా సౌకర్యం. ఈ భవనాన్ని బంగారుతల్లి ఫౌండేషన్ స్పాన్సర్ చేసింది. దీనిని పివిఎన్ . ఇన్‌ఫ్రా, బీబీజీ ఈ ఉదాత్తమైన చొరవపై తెలంగాణ పోలీసులతో సహకరించడం పట్ల గర్వంగా ఉంది. భవిష్యత్ సంక్షేమ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. బీబీజీ ప్రతినిధులు, డైరెక్టర్. ప్రారంభోత్సవంలో మల్లికార్జున్‌రెడ్డి, సీఈవో ముకుంద్ తవాంగ్, వైస్ ప్రెసిడెంట్ (బంగారుతల్లి ఫౌండేషన్) పవన్‌కుమార్, సేల్స్ హెడ్ పి.శ్రీనివాసరావు, టీమ్ మెంబర్ కె. ఉష పాల్గొన్నారు. శంషాబాద్ భరోసా సెంటర్ విజయవంతంగా స్థాపనకు సహకరించిన భాగస్వాములందరికీ అభినందనలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు...




పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు...

బిజెపి నేత కొత్తపల్లి పద్మ.

**నాంపల్లి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** భారత మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఫతే మైదాన్ బషీర్బాగ్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి పరువు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకురాలు కొత్తపల్లి పద్మ మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. వేలాది మంది మహిళా కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో అన్ని కులాల వారికి న్యాయం జరిగే చట్టాలను అమల్లోకి తెచ్చారని పేర్కొన్నారు, ఉమ్మడి రాష్ట్రాలను సైతం లెక్కచేయకుండా అభివృద్ధి తన లక్ష్యంగా భావించారు.

**జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కొత్తపల్లి పద్మ కృషి...**

జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రచారాన్ని వేగవంతం చేశారు, కాంగ్రెస్ టీఆర్ఎస్ కంటే భారతీయ జనతా పార్టీ ప్రచారంలో నిమగ్నమయ్యారు, కిరాణా షాపులు, ఇండ్లలోకి వెళ్లి మహిళలకు పూసగుచ్చినట్లు కమలం గుర్తుకు ఓటు వేయాలని, అలాంటి సమయంలో బిజెపి మనకు అహర్నిశల అందుబాటులో ఉంటుందని కొత్తపల్లి పద్మ తెలిపారు, ఏ ఇంటికి ప్రచారానికి వెళ్లిన మహిళలకు పూసగుచ్చినట్లు చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్లకు గుర్తుండేలా చెబుతున్నారు, దీంతో ఓటర్లు ఎలాంటి పరిస్థితులను బిజెపికి ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇచ్చారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి. కే.లక్ష్మణ్. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు. మాజీ ప్రధాని వెంకయ్య నాయుడు. శేర్లింగంపల్లి నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, లతోపాటు కమలం నేతలు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళుర్పించీనా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ ఫోటోకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీని, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఇందిరాగాంధీ గారు దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని, బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హఠావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించుకున్నారని అన్నారు. ఇందిరా గాంధీ భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రిగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా కూడా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రతి మహిళకు ఆమె చూపిన ధైర్యం, అంకితభావం నేటికీ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు, శంకర్ రావు, జూలూరి సుధాకర్, సాయిబాబా, మామిళ్ళ రమేష్, మహేష్, తాటి ప్రసాద్, రంగ రమేష్, నర్సిల్ల మహేష్, యూత్ నాయకులు ఉన్నారు.

## భద్రాచలంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




**భద్రాచలం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని, రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేవు. పోలీసుల సేవలను స్మరించుకుంటూ రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అలాగే సిఆర్పిఎఫ్ బెటాలియన్ జవాన్లు, పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు, వికలాంగులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, సిఐ నాగరాజు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు సతీష్, శ్యామ్ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ 15వ జయంతి ఐక్యత ర్యాలీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో లిఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు శుక్రవారం కామారెడ్డి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి జన్మభూమి రోడ్డులో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు లిఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ , భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అనేక సంస్థానాలు భారతదేశంలో కలవకుండా ఉన్న సమయంలో నాటి హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశాడని, తెలంగాణ రాష్ట్రం కూడా నిజాం కాబందహస్తాల్లో ఉంటే, నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారూ అని , ఆ మహనీయుని 150 వ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా యాత్ర నిర్వహించడం ఆనందదాయం అని అన్నారు. నేటి పౌరులకు ప్రతి ఒక్కరికి ఆ మహనీయుని గొప్పతనం తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు.

## వినూత్న తరహాలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బిక్షమయ్య



**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ నియోజకవర్గ పరిధిలోని బోరబండ డివిజన్లో గల సైడ్ 3 ఏరియాలో గల హైటెక్ హోటల్లో చాయ్ బిస్కెట్ కార్యక్రమం ద్వారా ఏరియా బూత్ స్థాయి ఓటర్లను కలిసి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు ముఖం చూపించలేని పరిస్థితిలో ఉందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుండి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 31(అఖండ భూమి న్యూస్):** ప్రజా నాయకురాలు, తొలి మహిళ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేసిన ఆమె సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఆమె చూపిన మార్గంలో పయనించేందుకు కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపు శ్రీనివాస్, అబ్రబోయిన రాజేందర్, అండెం శంకర్ రెడ్డి, సీతారాం మధు ముదిరాజ్, మంత్రి శేఖర్, కదిరి గోపాల్ రెడ్డి, షమ్మీ, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, నేతుల సుధాకర్, సాయబు గారి రాజు, నిమ్మ బాలరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి
శనివారం 01-11-2025

# స్త్రీ శక్తి సమాజ బలం,అవగాహన సదస్సులో సీఐ విద్యాసాగర్ ,డాక్టర్ చల్లా




**ఆలమూరు, అక్టోబర్ 31(అఖండ భూమి న్యూస్):**నారీ సాక్ష్యం మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజక వర్గం మండల కేంద్రం ఆలమూరు గ్రామం స్థానిక సిద్ధార్థ స్కూల్ దగ్గర శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘ కళ్యాణ మండపంలో నారీ సాక్ష్యం మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్త్రీల హక్కులు, భద్రత, యువత పై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం, కుటుంబ విలువల పరిరక్షణ వంటి అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ,సామాజిక నాయకులు, జాతీయ సేవ పురస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ పారిశ్రామికవేత్త, కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, నారి సాక్ష్యం మహిళ అసోసియేషన్ వారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ విద్యాసాగర్ ,డాక్టర్ చల్లా కు దుశ్శాలువాలు కప్పి, పూలదండలు వేసి, షీల్డ్ లను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ యువతలో కొందరు మాదక ద్రవ్యాల వాడకం సమాజం మీద తీవ్రమైన దుష్ప్రభావం చూపుతోందని హెచ్చరించారు. విద్యార్థులు తప్పుడు స్నేహితులతో కలసి వినాశనకర అలవాట్లలో పడిపోతున్నారని, తల్లిదండ్రులు వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి మంచి అవగాహన కల్పించాలని తెలిపారు. స్త్రీల భద్రత కోసం మహిళా హెల్ప్‌లైన్ నంబర్లు, సైబర్ క్రైమ్ విభాగం ద్వారా సహాయం పొందవచ్చనీ వివరించారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ స్త్రీ సమాజంలో కేంద్ర శక్తిగా నిలుస్తూ, దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. స్త్రీలను బలహీనులుగా కాక, సమాన హక్కులు కలిగిన పౌరులుగా సమాజం హ,భావించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. స్త్రీలపై జరిగే వివిధ రకాల వేధింపులు, అన్యాయాలపై చట్టపరమైన అవగాహన కలిగించడమే ఈ సదస్సు ఉద్దేశమని తెలిపారు. స్త్రీలు విద్య,ఉపాధి, ఆరోగ్య రంగాల్లో ముందుకెళ్లేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కే సుజాత,ఆర్గనైజింగ్ గోపిశెట్టి మానస,చల్లా నానాజీ,చల్లా భూషణం,సుంకర సత్యనారాయణ, ఏ జి పి బూసి విద్య ప్రసన్న,అడ్వకేట్ బాల మహాలక్ష్మి, వరిగినీడి నితిన్, టి నాగరాజు,డిపిరావు,నార్గని సెంథిల్ కుమార్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ కార్యకర్తలుకు గ్రామ కమిటీ అండగా ఉంటుంది




**కాట్రేనికోన అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ప్రమాద వశాత్తు గాయపడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు రూ.5 వేల రూపాయలు అందించిన గ్రామ కమిటీ. ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామం నీలం వారి పేట చెందిన వైయస్సార్సీపి కార్యకర్త అయితా బత్తుల కృష్ణ గారి చిన్న కుమారుడు ఈమధ్య ప్రమాదవశాత్తు గాయపడ్డారు,రూ.5 వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ ఆసరాగా నిలుస్తుందని స్థానిక సర్పంచ్ మోకా రామారావు. వైస్ ఎంపీపీ మట్టపర్తి సురేష్. వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చప్పిడి వెంకట రామకృష్ణ. ఉపాధ్యక్షులు పెయ్యాల సిద్దు. జాయింట్ సెక్రటరీస్ శీలం శ్రీనివాస్. బల్ల రమేష్. మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఐనాపురం చిన్న. సొసైటీ మాజీ అధ్యక్షులు ఎనమదాల రామకృష్ణ. దేవస్థానం మాజీ చైర్మన్ ఇసుక పట్ల శివకుమార్. నీలం చినబాబు. పంచాయతీ వార్డ్ మెంబర్స్ పోలిశెట్టి నాగేశ్వరరావు. రెడ్డి ప్రభాకర్. గెల్లా సత్యనారాయణ. గుత్తాల అరుణ శ్రీనివాస్. తిరు కోటి సురేష. గుబ్బల సతీష్. అయితాబత్తుల శ్రీహరి. అయితా బత్తుల నాని బాబు. మట్టా వెంకటరమణ. తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల.



**కాట్రేనికోన అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల పరిధిలో పల్లం గ్రామంలో తుఫాన్ బాధితులకు 50 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు,రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గోవింద రాజులు,జాయింట్ కలెక్టర్ నిశాంతి,డి ఎస్ ఓ అడపా ఉదయ్ భాస్కర్‌లి,తహసిల్దార్ రవి కిరణ్,ఎంపీడీవో ఎస్ వెంకట చలం,ఏం ఎస్ ఓ బి ప్రసన్న జ్యోతి,మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు,ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ,డిసి చైర్మన్ ఆకాశం శ్రీనివాస్,కూటమి నాయకులు దండుప్రోలు సత్యం,పిఎస్ యన్ రాజు,బీమాల సూరిబాబు, నూకల దుర్గ బాబు, బాలయోగి,ఆర్ఐ విశ్వనాధ్ నాయకులు,కార్యకర్తలు, అబిమానులు,రేషన్ డీలర్స్, తదితరులున్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కార్మిక ఉద్యమ కార్లకు విప్లవ జోహార్లు



**శ్రీశైలం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ గట్టు టీఎస్ జెన్కో సెకండ్ పవరుహౌస్ నందు ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యుత్ పవర్ హౌస్ ఎదుట జండాఆవిష్కరణ అనంతరం హెచ్64, యూనియన్ అధ్యక్షుడు ఓ రామయ్య అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ. ఆవిర్భావ బావ దినోత్సవం సందర్భంగా జనరల్ సెక్రెటరీ బి లక్ష్మయ్య మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాడి అమరులైన వీరుల త్యాగాల ఫలితామె ఈరోజు దేశవ్యాప్తంగా కొన్ని హక్కులను కార్మికులు సాధించుకున్నారని. ప్రధానంగాఏఐటీయూసీ ఎన్నో పోరాటాలు కార్మికుల కోసం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో.బి మల్లికార్జున ఎం రామసుబ్బయ్య ఎం శ్రీనివాసులు రమణ. గౌరీ. రామ సుబ్బయ్య మోష డి శంకర్. అతిధులు టీ యసు,సిఐటియు జనరల్ సెక్రెటరీ మల్లేష్ రెడ్డి అల్లాజి సత్యం తదితరులు ఈ ఆవిష్కరణలో పాల్గొన్నారు

## అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ ఓపెన్ హౌస్



**కాట్రేనికోన అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ ఓపెన్ హౌస్ ఏర్పాటు చేస్తుంటారు. దీనిలో భాగంగా శుక్రవారం కాట్రగుండా పోలీస్ స్టేషన్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సై అవినాష్, సిబ్బంది విద్యార్థులకు పలు విషయాలు వివరించారు. ఆయుధాలు ఏ విధంగా వాడాలో నేర్పించారు. పోలీసులు విధినిర్వహణ వివరించారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల యందు డా. ఎన్టీఆర్ వైద్య సేవలు యధాతథం

– డా పి ప్రియాంక



**రాజమహేంద్రవరం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** గత కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించిన సమ్మె ప్రభుత్వం తో చర్చలు సఫలమవడంతో, శనివారం నుండి డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అన్ని వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రుల యందు యథావిధిగా కొనసాగుతున్నాయని ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయాధికారి పి. ప్రియాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఉచిత వైద్య సేవలను యథావిధిగా పొందగలరనీ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 45 ప్రైవేట్ ఆసుపత్రులు డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాయనీ వెల్లడించారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా, తమకు సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రులను సంప్రదించి ఉచిత చికిత్స పొందగలరు. మరిన్ని వివరాలకు సంబంధిత ఆసుపత్రులలోని వైద్యమిత్ర సిబ్బందిని సంప్రదించగలరనీ తెలియ చేశారు.

## ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం



**-యర్రగొండపాలెం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఆవుల యోగయ్య మాట్లాడుతూ 4 లేబర్ కోడ్లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. కనీస వేతనం రూ 26,000 లు నిర్ణయించి అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, సహాయ కార్యదర్శి ఎర్రజర్ల శివయ్య, నక్కా తిరుపతయ్య, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్కే పీరా, పిచ్చిరెడ్డి, లాల్సా తదితరులు పాల్గొన్నారు.

## వై పాలెంలో నూతనంగా ఓపెన్ చేసిన యం-స్వస్త్ క్లినిక్ పై అవగాహన



**యర్రగొండపాలెం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం లో మన గ్రోమోర్ తరుపున పుల్లల చెరువు రోడ్డు యందు పార్క్ సమీపంలో నూతనంగా ఓపెన్ చేయబడిన యం-స్వస్త్ క్లినిక్ నందు 650/- 1090/- 1350/- ఇన్సురెన్స్ పాలసీలు చేయించుకుంటే ఈ క్లినిక్ లో డాక్టర్ కన్సల్టెన్సీ (ఫ్రీ మెడిసన్ ఒక సంవత్సరం పాటు ఫ్రీగా పొందగలరు .వై పాలెం వినుకొండ రోడ్ లో అయప్ప స్వామి గుడిలో హెల్త్ చెకప్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయప్ప స్వాములు పాల్గొన్నారు. వివరాలు మన గ్రోమార్ ఇన్సురెన్స్ మేనేజర్ సూరిశెట్టి. హరీష్, సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9494084194 అంతే కాకుండా లైఫ్ ఇన్సురెన్స్, హెల్త్, మోటర్ “ ఇన్సూరెన్సు చేయించబడును.

## ఏలేరు కాలువకు గండి... పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ కిర్లంపూడి మండలం రాజుపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి పడింది. ఏలేరు రిజర్వాయర్ లోకి భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో కిందికి 8675 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దాంతో ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే అధికారులు పలు చోట్ల గట్లను పటిష్ట పరిచారు. ఐతే రాజుపాలెం వద్ద బలహీనంగా ఉన్న చోట నుండి నీరు పొంగి గండిపడింది. అలా గండిపడి వరి పంట పొలాలను ముంచుతుంది. గండిపడిన ప్రాంతాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి రైతులను ముంచేస్తూ ఉంటుంది. నీరు ఎక్కువైనా పొలానికి ఇబ్బందే, నీరు తక్కువైన పొలానికి ఇబ్బందే. అయితే ప్రకృతి వల్ల రైతులు ఎప్పుడు నష్టపోతూ ఉన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి సకాలంలోనే వారికి నష్టపరిహారాన్ని అందజేస్తామని తెలియజేశారు.

## ఏ ఐ టి యు సి 106ఆవిర్భావ దినోత్సవం



**అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఏ ఐ టి యు సి 106 ఆవిర్భావ దినోత్సవాన్ని జి.మాడుగుల ఎం ఎల్ ఎస్ పాయింట్ హమాలీలు ఘనంగా స్థానిక జి సి సి గోడౌన్ వద్దా జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ లో పని చేసే హమాలీలు అందరూ హాజరయ్యి విజయవంతం చేశారు.

## సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి

**జి.మాడుగుల అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** జయంతి నీ పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ ను శుక్రవారం స్తానిక పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఐ శ్రీనివాస్ ఎస్సై షణ్ముఖరావు సీఆర్పీఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు ఘన సన్మానం



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీ చెన్నారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ను ఘన సన్మానం నిర్వహించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చెన్నారావు మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు నాలుగు సంవత్సరాల పాటు సి పి డి సి కమిటీ సభ్యుడిగా సేవలు అందించిన కొండబాబును మా కాలేజీ తరపున సన్మానం నిర్వహించామని అదేవిధంగా ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారి ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సేవలందిస్తున్న శుభ తరుణంలో ఈ యొక్క సన్మానం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాలకుర్తి సురేష్, మానేపల్లి రాజేష్, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వై వీర నాగేశ్వరరావు, కే పార్వతి, జి వీరబాబు, సిహెచ్ బాలరాజు, డాక్టర్ జి సురేష్, వై గోపాలకృష్ణ, వై శివ గణేష్, బోదిరెడ్డి చక్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## వుండవల్లి వారి గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వుండవల్లి చందు గారి నూతన గృహప్రవేశం నకు హాజరైన జగ్గంపేట శాసన సభ్యులు, టీటీడీ బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూ, అనంతరం చందు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ వుండవల్లి వీర్రాజు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కోటాలో ఎమ్మెల్యే ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలి

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్....



**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పించాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటూ, నియోజకవర్గంలో బలోపేతం చేయడంలో ఎమ్మెల్యే ఐలయ్య చేసిన కృషిని వివరించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ప్రజలలో ఉంటూ, ప్రజలలో మమేకమై పనిచేస్తున్న ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ప్రజల మనిషిగా పేరు పొందిన ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా బీసీలలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు....

## రన్ ఫర్ యూనిటీ...

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీసులు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సన్మానించారు.





**రంగారెడ్డి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** మాదాపూర్‌లోని టి-హబ్ గేట్ వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం సైబరాబాద్ పోలీసులు “ఏక్తా దివాస్ స్ఫూర్తిని బలోపేతం చేయడానికి ఫిట్‌నెస్,సామరస్యం. సమాజ స్ఫూర్తిని పెంపొందించడానికి మనం కలిసి రండి” అనే థీమ్‌తో 2 కిలోమీటర్ల “రన్ ఫర్ యూనిటీ” నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని. రితిరాజ్, ఐపీస్, డీసీపీ మాదాపూర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎడిసిపి ఉదయ్ రెడ్డి, ఎసిపి సిహెచ్. శ్రీధర్, మియాపూర్ ఏసీపీ సీహెచ్. వై. శ్రీనివాస్ కుమార్, మాదాపూర్ జోన్ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి..




**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** దేశంలో విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన గొప్ప ప్రజా నాయకురాలు, తొలి మహిళ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, దేశంలో భూ సంస్కరణలు, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేసిన ఆమె సేవలు ఉదేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఆమె చూపిన మార్గంలో పయనించేందుకు కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడి నగేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సింగిల్ బిందో డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెల్ల అనిల్, బూత్ ఎన్రోలర్ రంగ స్వామి, నాయకులు మురారి శెట్టి మల్లేశం, జిల్లా కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీను, కొండపల్లి ముత్యాలు, విగోజు శ్రీనివాస చారి, ఎడ్ల మోహన్ రెడ్డి, ఎండి జహంగీర్, పరకాల భాస్కర్, మోలుగు ఉపేందర్, ఎండి అఫ్జల్, సూరారం రాము, మొలుగూరి సత్యనారాయణ, బోడ శ్రీను, కోరే కనకయ్య, మల్లం రమేష్, కానుకుంట్ల మహేష్, బూడిద శేఖర్, వేముల అశోక్, గడ్డం వెంకన్న, కొండపల్లి సాయి, గడ్డం హరీష్, రాచమల్ల ప్రసాద్, దిగోజు భరత్, బత్తిని సాయి, కిరణ్, రచ్చ గౌతమ్, తదితరులు పాల్గొన్నారు....

## లబ్ధిదారురాలికి ఇందిరమ్మ నివాస ధ్రువీకరణ పత్రం అందజేత




**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన జువ్వగాని పారిజాత భాస్కర్ గౌడ్ కు శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ గృహ నిర్మాణ మంజూరు పట్టాను అందజేశారు. అనంతరం ఆమె గృహ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, తాజా మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యురాలు కడకంచి పద్మ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల మోటకొండూర్ లో జరిగిన ప్రభుత్వ కార్యాలయాల భూమి పూజ కార్యక్రమానికి హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు మొదటి విడతలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన దాదాపు 300 పై చిలుకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు చేశారని తెలిపారు. పంపిణీలో భాగంగా ఈరోజు పారిజాత భాస్కర్ గౌడ్ లకు ధ్రువీకరణ పత్రాలను కాంగ్రెస్ నాయకులు అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పారిజాత భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృషితోనే తమ ఇంటి నిర్మాణ కార్యక్రమ భూమి పూజ కార్యక్రమం చేపట్టామని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## నాపై వస్తున్న తప్పుడు వార్తలును నమ్మొద్దు: రాజగోపాల్ రెడ్డి..!!

మంత్రివర్గ విస్తరణ అనేది అధిష్టానం చూసుకుంటుంది

నాపై ప్రచారం చేస్తున్నది సోషల్ మీడియా,బిఆర్ఎస్ నాయకులు నాపై దుష్ప్రచారం చేసే వారు కాంగ్రెస్ పార్టీలో కూడా ఉన్నారు..



**చండూరు అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** నేను గతంలోను చెప్పిన, చాలా సార్లు చెప్పిన పండ్లు ఉన్న చెట్టుకు రాళ్లు వేస్తారు ఒక సోషల్ మీడియా వాళ్లు బిఆర్ఎస్ వాళ్లు నన్నే ముందల పెట్టి కథనాలు, వార్తలు వేయడం చేస్తున్నారు. నిజంగా నేను పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే నేను ప్రెస్ మీట్ పెట్టి నేను మీ ముందుకు వస్తాను. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుకుంటూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్నాను. మంత్రివర్గ విస్తీర్ణ అనేది అధిష్టానం తీసుకునే నిర్ణయం కాబట్టి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటా అప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా క్రమశిక్షణ గల కార్యకర్తగా, నియోజకవర్గ అభివృద్ధి పార్టీ కోసం పనిచేస్తా రాహుల్ గాంధీ, నాయకత్వంలో పనిచేస్తా సోషల్ మీడియా లో నాకు గిట్టని వ్యక్తులు, పార్టీ లోపల కావచ్చు, ఇతర పార్టీ వ్యక్తులు కావచ్చు వరుసగా నామీద దుష్ప్రచారం జరుగుతుంది. దయచేసి మళ్లీ చెబుతున్న తెలంగాణ ప్రజలకు మీరు ఎటువంటి మాటలు నమ్మవద్దు నేను ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతా అప్పటి వరకు ఎటువంటి ప్రచారాలు నమ్మవద్దు అని తాజా రాజగోపాల్ రెడ్డి తెలిపారు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన : చండూరు ఆర్డీవో శ్రీదేవి..!!



**చండూరు అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో ధాన్యం కొనుగోలు (ఐకెపి) కేంద్రాన్ని ప్రారంభించిన %=ఞా% శ్రీదేవి మరియు పాల్గొన్న వారు %వీ=ూ, వీూఞూ;ూూ ,ఖీూజూ% చైర్మన్ కోడి సుష్మ, %ూజూూ%.. తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన : ఎస్సీ డిపార్ట్మెంట్ శ్రేణులు..!!



**నల్గొండ అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఉక్కు మహిళ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళిలు అర్పించి..వారి సంస్కరణలు వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి యొక్క దారిలో నడవాలని సూచించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక చిట్టి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బోడ ప్రభాకర్,వార్డు ఇంచార్జ్ కాన్సిరాం ఇరికి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రెడ్డప్పంగా విజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు...

## చింతూరు పోలీస్ స్టేషన్లో ఓపెదన్ హౌస్ అవగాహన సదస్సు





**చింతూరు డివిజన్ న్యూస్ యర్రం కాశి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** చింతూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయుధాల్లో ఏకే 47, 2ఇంచ్ మోటర్, 303, రైఫిల్స్, ఇన్సాస్, వాటి వినియోగం గురించి సోదాహరణంగా వివరించారు. అలాగే వాకి టాకీ, డ్రోన్ కెమెరా లు వినియోగం, అది పనిచేసే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ఏపీ ఆర్ ప్రిన్సిపాల్ కు, ఏపీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు, శ్రీ భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్ కు జ్ఞాపికలను అందజేశారు. అలాగే పోలీస్ శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్, ఏఎస్ఐ దొర, పోలీస్ సిబ్బంది,సి ఆర్ పిఎఫ్ సిబ్బంది, ఏఎన్ఎస్ పార్టీ స్పెషల్ పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతవని ముద్దుబిడ్డలు వల్లభాయ్ పటేల్,ఇందిరాగాంధీ లు...పేట కాంగ్రెస్ పార్టీ నేతలు.



**చిలకలూరిపేట అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** దేశం కోసం, దేశ ప్రజల సంక్షేమం ,అభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇందిరా గాంధీ లని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. నవభారత నిర్మాణంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ తో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించి చిరస్మరణీయులైతే ఇందిరమ్మ కొద్దిమంది కోటీశ్వరుల చేతిలో చిక్కుకుపోయి కోటీశ్వరులను మరింత కోటీశ్వరులుగా చేయడం కోసమే పని చేస్తున్న బ్యాంకింగ్ వ్యవస్థను పేద ప్రజల ముంగిటకు తీసుకువచ్చి పేద ప్రజలు కూడా ధనవంతులు కావచ్చు అని నిరూపించి ఆదర్శ పాలకురాలుగా చరిత్ర పుటలకు ఎక్కారని అన్నారు. ఇందిరా గాంధీ ప్రపంచ చిత్రపటంలో బంగ్లాదేశ్ అనే ఒక నూతన దేశ ఆవిర్భావానికి కారకురాలై ప్రపంచ ప్రజల చేత అపర కాళికా మాత అని పిలిపించుకున్న ధీరు రాలని వేనోళ్ల కొనియాడారు. రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రెడ్డెం నర్సిరెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నాదెండ్ల, ఎడ్లపాడు, చిలకలూరిపేట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ, సాగి నరసింహారావు, మద్దాలి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డపాటి రామ కోటేశ్వరరావు పార్టీ నాయకులు అల్లం సుబ్బారావు దాసరి శ్యాం బాబు పల్లె పోగు రాజు మిరియాల వెంకటరత్నం కె అంజిరెడ్డి షేక్ సునీల్ బాబు దావల మరియ దాసు ఏ. డేవిడ్ రాజు మాడా కోటి తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ ముంపు ప్రాంతంలో పర్యటించిన టీడీపీ మండల నాయకులు



**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** కొట్టుకుపోయిన రహదారులు వంతెనలను వేగవంతంగా చర్యలు తీసుకొనేలా ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువెళతాం అనంతగిరి మండలంలో మండలంలో మొంథా తుఫాన్ భారీ వర్షం కారణంగా రహదారులు రోడ్లు వంతెనలు గడ్డ వాగుల ఉధృతికి కొట్టుకుపోయాయి అనంతగిరి టిడిపి మండల అధ్యక్షులు అంటిపార్తి బుజ్జి బాబు మోస్య జోగులు. అరకు పార్లమెంట్ కార్యదర్శి మేఘాలి సుందర్రావు బృందంతో పర్యటించి కొట్టుకుపోయిన తాడిగూడ వంతెన బ్రిడ్జి గ్రామస్తులతో కలిసి పర్యటించి పర్యవేక్షణ చేశారు, ఈ బ్రిడ్జిని రాకపోకలకు ఇబ్బందిగా మారటంతో దానితోపాటు పర్యాటక ప్రాంతమైన తాడిగుడ జలపాతానికి వచ్చే సందర్భాలకు ఇబ్బందికరంగా ఉండటంతో దీనిని తొందరగా చర్యలు చేపట్టి ఈ ఒక వంతెనను పూర్తి చేసే విధంగా అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, అలాగే ముంపు గ్రామాలలో పంటలను పరిశీలించి త్వరగా రెవెన్యూ అధికారులు అగ్రికల్చర్ అధికారులతో మాట్లాడి నివేదిక సమకూర్చి అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని టిడిపి మండల నాయకులు తెలిపారు,

## వామ్మో... కోతులు బాబోయ్



**( పుల్లలచెరువు అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువులో కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.బస్టాండ్ సెంటర్లో చిరు వ్యాపారం చేసుకునే తోపుడు బండ్ల వద్ద పండ్లను, కూరగాయలను ఎత్తుకువెళ్తూ గందరగోళం సృష్టిస్తున్నాయని పలువురు వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గృహాల్లోకి చొరబడి తిను బండారాలు, ఆహార పదార్థాలు తీసుకెళ్తున్నాయని మహిళలు వాపోతున్నారు. అంతేగాక ఇటీవల కోతులు పలువురిని కరచి గాయపరిచాయని తెలిపారు.పంచాయతీ అధికారులకు తెలిపినా చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులు తలో కొంత చందాలను వేసుకుని కొండముచ్చులను తెప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.కోతుల బెడదకు కొండముచ్చులతో చెక్ పడనుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## కొయ్యూరు లో ఏక్తా ధివాస్ రన్ ఫర్ యూనిటీ

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ ఐ లు కిషోర్ వర్మ, శంకరరావు, ఏటిడబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, ఏపీఎస్పి పోలీసులు, టీచర్స్, జూనియర్ కాలేజి టీచర్స్ మరియు విద్యార్థులతో కలిసి ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి గుడ్లపల్లి జంక్షన్ వరకు ఈ యూనిట్ రన్ నిర్వహించిన కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రతలకు ఆయన చేసిన కృషినీ మరువలేనిది అన్నారు.ఐక్యత స్మరించుకుంటూ జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూవో, ఎస్ ఐ లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఉక్కు మనిషి అడుగుజాడల్లో నడవాలని పిలుపు





**గోకవరం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రామసేన సభ్యులు పాల్గొన్నారు. వేడుకల ప్రారంభంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలు, త్యాగాలు, భారత ఐక్యత కోసం చేసిన కృషిని స్మరించారు.

**కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ,**

"సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ చరిత్రలో ఉక్కు మనిషిగా చిరస్మరణీయులు. ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రంలోని నదియాడ్ పట్టణంలో జన్మించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది, రాజకీయ నాయకుడు అయిన పటేల్ గారు భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రిగా, దేశ ఐక్యతకు పునాది వేశారు. 500కుపైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన పాత్ర అపూర్వం," అని వివరించారు.

**ఆయన తదుపరి మాట్లాడుతూ,**

"సర్దార్ వల్లభభాయ్ పటేల్ కేవలం రాజకీయ నాయకుడు కాదు, ఆయన దృఢ సంకల్పానికి ప్రతీక. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలి. యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధి దిశగా ముందుకు సాగాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, కటకం చలం, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మళ్ల అధిశేషు, దార శ్రీను, నెల్లి శ్రీను, గని రాజు, దుర్గారావు, మందపాటి సతీష్, నందూరి దుర్గారావు, పలకం శెట్టి శ్రీను, కేబుల్ రాజు, హర్ష తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందేశాన్ని ప్రతీ ఇంటికి చేర్చాలని, ఆయన ఆశయాలను ప్రజల్లో విస్తరించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.

## రహదారి విస్తరణకు భూములిచ్చిన రైతులకు నేటికీ పరిహారం ఇవ్వకపోతే వ్యవస్థలపై ప్రజల్లో అపనమ్మకం ఏర్పడదా? : మాజీమంత్రి ప్రత్తిపాటి



167 ఏ జాతీయ రహదారి విస్తరణకోసం కోరిన వెంటనే భూములు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చిన వారికి నేటికి పరిహారం ఇవ్వకపోతే రైతుల్లో వ్యవస్థలపై అపనమ్మకం ఏర్పడదా?

ధర్నాలు,ఆందోళనలు చేసే వరకు రైతులు రావడం నిజంగా బాధాకరం .. తక్షణమే సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని పల్నాడు జేసీని కోరిన ప్రత్తిపాటి.

ఎండుగుంపాలెం ఎస్సీ కాలనీ వాసులకు అవసరమైన శ్మశానస్థలాన్ని వెంటనే కొనుగోలు చేసి, వారి సమస్య పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి



అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారంపై అప్పటికప్పుడే యంత్రాంగంతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వాలు తమకు న్యాయం చేస్తాయని నమ్మి అభివృద్ధిపనులకు భూములు, స్థలాలు ఇచ్చే రైతులకు వెంటనే న్యాయం చేయకపోతే పాలనా వ్యవస్థలపై వారికి అపనమ్మకం ఏర్పడదా అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా జాతీయ రహదారి విస్తరణకు వ్యవసాయ భూములు, ఇళ్లు, స్థలాలు ఇచ్చిన రైతులు ప్రత్తిపాటిని కలిసి తమ సమస్య తెలియచేశారు. న్యాయంగా రావాల్సిన పరిహారం కోసం ఆందోళనలు, దర్నాలు చేస్తున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని వాపోయారు. రైతుల సమస్య విన్న ప్రత్తిపాటి వారి సమక్షంలోనే నేరుగా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడారు. వెంటనే సమస్యపై దృష్టి పెట్టాలని, రహదారి విస్తరణ పనులు పూర్తయినా నేటికీ వారికి పరిహారం ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విధంగా జాప్యం చేస్తే రైతులు భవిష్యత్ లో ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఎలా సహకరిస్తారన్నారు. అలానే ఎండుగుం పాలెం ఎస్సీ కాలనీ వాసులు శ్మశానవాటికకు అవసరమైన భూమిని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేసి తమకు అప్పగించాలని గతంలో అర్జీ ఇచ్చారని, మరలా నేడు సమస్యను మరోసారి తన దృష్టికి తీసుకొచ్చారని ప్రత్తిపాటి జేసీకి తెలిపారు. రెండు సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలన్న ప్రత్తిపాటి సూచనపై జేసీ సూరజ్ గనోరే స్పందించారు. అర్జీలు పరిశీలించి రెండు సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని స్పష్టంచేశారు. శ్మశాన వాటిక భూమిని రైతుల నుంచి భూసేకరణ పద్ధతిలో తీసుకోవాల్సి ఉన్నందున ఆర్థిక పరమైన అంశమైనందున ప్రభుత్వాన్ని సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని జేసీ తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలిచ్చిన అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి, వారి సమక్షంలోనే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా చొరవ చూపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు మద్దూరి వీర రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులున్నారు.

## అనవసర ప్రచారం వీడి.. రైతుల్ని ఆదుకోవడంపై దృష్టిపెట్టండి : మాజీమంత్రి ప్రత్తిపాటి.

పత్తి కొనుగోళ్లకు.. ఇన్ పుట్ సబ్సిడీ అందజేతకు ఎలాంటి సంబంధం లేదు

ప్రభుత్వ ఆదేశాలు లేకుండా తోచినట్టు ప్రచారం చేయకండి..

క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని పరిశీలించి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడండి

వ్యవసాయ అధికారుల, సిబ్బందికి మాజీమంత్రి స్పష్టమైన ఆదేశం

యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లో మొంథా ధాటికి దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** పంటలబీమా పరిహారం.. ఇన్ పుట్ సబ్సిడీ వంటివి అందించడంలో ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయాలకు.. రైతులకు అందించే పరిహారానికి ఎలాంటి సంబంధం లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లో మొంథా ధాటికి నేలకొరిగిన పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి జరిగిన నష్టం..ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతులు, వ్యవసాయ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తిమ్మాపురం, సొలస, జంగాలపల్లి, నాదెండ్ల గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాటి.. బురదతో మేటవేసిన పత్తి, మిరప పైర్లను పరిశీలించారు. మొంథా పెనువిపత్తు వ్యవసాయ అధికారుల, సిబ్బందికి సవాల్ విసిరిందని, ఉరకెత్తే దశలో ఉన్న వివిధ పంటలు తిరిగి బతికించి, రైతుకు మేలు చేయడంపై వ్యవసాయ యంత్రాంగం దృష్టి సారించాలని ప్రత్తిపాటి సూచించారు.

**సమగ్ర అంచనాలపై దృష్టి పెట్టి, రైతులకు న్యాయం చేయండి**

పంటనష్టం అంచనాలో నిబంధనల పేరిట వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతుల్ని ఇబ్బందిపెట్టవద్దని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని ప్రత్తిపాటి ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు లేకుండా అనవసర ప్రచారం చేయవద్దని, క్షేత్రస్థాయి పర్యటనతో నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి, పంట నష్టం లెక్కల్ని సమగ్రంగా రూపొందించాలని, ఎక్కడ అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించేది లేదని ప్రత్తిపాటి వారిని హెచ్చరించారు. నియోజకవర్గ రైతాంగం సమస్యలు, మొంథా ప్రభావంతో దెబ్బతిన్న పంటనష్టం లెక్కింపుపై వ్యవసాయ శాఖ జేడీతో ఫోన్లో మాట్లాడిన ప్రత్తిపాటి.. ఎన్యుమరేషన్ విధివిధానాలపై సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**ఇన్ పుట్ సబ్సిడీకి.. పత్తికొనుగోళ్లకు సంబంధం లేదు..**

రైతులకు ప్రభుత్వం అందించే ఇన్ పుట్ సబ్సిడీ.. పంటల బీమా సాయానికి, సీసీఐ కేంద్రాల ద్వారా జరిపే పత్తి కొనుగోళ్లకు ఎలాంటి సంబంధంలేదని ప్రత్తిపాటి ఈ సందర్భంగా చెప్పారు. యడ్లపాడు మండల హార్టీ కల్చర్ అసిస్టెంట్ ఈ విధంగా చెబుతున్నారని రైతులు ప్రత్తిపాటికి తెలియచేయగా ఆయన పై విధంగా స్పందించారు. పంట నష్టపోయిన రైతుల్లో ఆందోళన పెంచకుండా వ్యవసాయ అధికారులు, సిబ్బంది, మొంథా నష్టం అంచనాల్ని సమగ్రంగా రూపొందించి ప్రభుత్వానికి సకాలంలో నివేదికలు అందించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలు లేకుండా వ్యవసాయ, సచివాలయ అధికారులు లేనిపోని అనవసర ప్రచారాలతో రైతుల్ని భయాందోళనలకు గురిచేస్తే, తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యులవుతారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మద్దూరి శ్రీనివాసరెడ్డి పిచ్చయ్య, లోక బ్రహ్మయ్య, తోకల రాజేష్, జనసేన నాయకులు శరత్, ఎమ్మార్వో, ఏవో, హార్టికల్చర్ అధికారులు, విఆర్వో లు కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

మధ్యతరగతి విద్యార్థులకు వైద్య, విద్య దూరం...

అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం.

**అనంతగిరి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అరకు నియోజకవర్గం శాసనసభ్యులు రేగమ్మత్య లింగం ఆదేశాల మేరకు అనంతగిరి మండలంలోని కోనాపురం పంచాయతీలలో గల కిత్తలంగి, బొండ్యగుడ, గ్రామాలలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతగిరి వైయస్సార్సీపి మండల అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ, మాట్లాడుతూ గత మా వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రభుత్వ నగదుతో నిర్మిస్తే,నేడు కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం దారుణమని ఎద్దేవా చేశారు. ప్రజల పన్నులతో కడుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు అప్ప చెప్పడం తరుణంలో,పేద ప్రజల అభిప్రాయం తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరంగా అయితే సామాన్య,పేద విద్యార్థులకు వైద్య %ఒ% విద్య దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే లక్ష్యంతో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయాలని సంకల్పించారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరంగా చేయకుండా ప్రభుత్వమే నడపాలనే ఉద్దేశంతో ఈ కోటి సంతకాలు మరియు రచ్చబండ కార్యక్రమం ద్వారా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,ప్రజల వద్దకు వెళ్లి పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసన్ని వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో సూపర్ సర్పంచ్ గుబ్బయి. రఘునాద్, స్వభి. అప్పలరాజు,సర్పంచ్ సెంబి. సన్యాసిరావు, దుర్య సత్యనారాయణ, సమర్థి మీట్టుకు, స్వాబి రఘునాథ్, స్వాబి రాంచందర్, సెంబి సుందరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అంశమే ప్రధాన ఎజెండా...

పరస్పర నిందారోపణలు,

వాదనలతో ముగిసిన మున్సిపల్ సమావేశం..

**చిలకలూరిపేట అక్టోబర్ 31 ( అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీలో విలీన గ్రామాల అంశం మున్సిపల్ సమావేశంలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ సమావేశంలో ఎజెండాలో ఎన్నో అంశాలు ఉన్నా ఇదే ప్రధాన సమస్యగా మారింది. వాదనలు, పరస్పర నిందారోపణలతో కౌన్సిల్ హాల్ దద్దరిల్లింది.

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పట్టణాభివృద్ధి...**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సారథ్యంలోనే చిలకలూరిపేట అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో శుక్రవారం చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఎజెండాలోని అంశాలు చదవడం పూర్తయ్యాక చైర్మన్ రఫాని కలగజేసుకొని తాను కొంత కాలంగా అనారోగ్యంగా ఉన్నానని, హైదరాబాద్‌లో కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నానని వెల్లడించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో తన కు సీఎం రిలీఫ్ పండ్ చెక్కును అందజేశారని చెప్పారు. పట్టణ అభివృద్ధిలో ప్రత్తిపాటి పుల్లారావు కీలకంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. తుఫానుకు ముందు నుంచి ప్రజలను అప్రమత్తం చేసి, అధికారులతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశారని, మున్సిపల్ సిబ్బంది సహకారం మరవలేనిదని అభినందించారు.

**ఐదు సంవత్సరాలు అభివృద్ధికి నోచుకొని విలీన గ్రామాలు...**

గత ఐదు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని వైస్ చైర్మన్ గణపవరం గ్రామానికి చెందిన వలేటి వెంకటేశ్వరరావు చర్చను ప్రారంభించారు.



ఎజెండాలోని ఒకటవ అంశంను ప్రస్తావిస్తూ గతంలో మున్సిపాలిటీలో తమ గ్రామాలు విలీనమైతే సత్వర అభివృద్ధి చెందుతాయని భావించామని, గాని ఇందుకు భిన్నంగా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్ట కుండా ఇప్పుడు తిరిగి పంచాయితీల్లో చేరాలని చెబుతున్నారని, ఇది ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ క్రమంలో టీడీపీ సభ్యుడు, గణపవరం గ్రామానికి చెందిన గంగా శ్రీనివాసరావు జోక్యం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అధ్వర్యంలో జెడ్పీ నిధులతో ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మాట్లాడుతూ వైసీపీ హాయంలో అభివృద్ధి శూన్యమని, మంత్రిగా ఉండి కూడా విడదల రజిని కనీసం పురుషోత్తమపట్నాన్ని అభివృద్ధి చేసుకోలేక పోయారని విమర్శలకు దిగారు. దీంతో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వివాదం చెలరేగింది. ఎవరేమి మాట్లాడుతున్నారో అర్ధం కాని పరిస్థితి నెలకొంది. ఒకరి పై విమర్శలు చేసుకున్నారు.

**విలీన గ్రామాల నుంచి పన్ను వసూల లేదు..**

విలీన గ్రామాల నుంచి ఐదు సంవత్సరాల నుంచి పన్నులు వసూలు చేసుకోలేకపోతున్నామని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు వివరణ ఇచ్చారు. పన్నుల వసూలలో చిలకలూరిపేట మున్సిపాలిటీ పురోగతి ఉన్నా, విలీన గ్రామాలను కలిపి పన్నుల







వసూలు లెక్కించటం వల్ల వెనుకబడి పోతున్నామని తెలిపారు. దీని వల్ల భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఆర్థిక సంఘం నిధులు కూడా నిలిచి పోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం పలు అంశాలపై కౌన్సిల్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.

# వరదనీటి సమస్యను వచ్చే వర్షాకాలం నాటికి పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. మాజీమంత్రి ప్రత్తిపాటి





నీటి ప్రవాహా తూముల సైజు తగ్గినందునే వరదనీరు పట్టణంలోని పలువార్డులు, పసుమర్రు ఎస్టీ కాలనీని ముంచేసిందని ఈ.ఈ తెలిపారు

సుగాలీ కాలనీ తుపాను నిర్వాసితులకు నగదు, నిత్యావసరాలు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** మొంథా తీవ్రత వల్ల జరిగే నష్టాన్ని నివారించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయం సాధించారని, జరిగిన నష్టాన్ని కేంద్రానికి నివేదించి రైతులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని సుగాలీ కాలనీలో 48 మంది నిర్వాసితులకు నగదు, నిత్యావసరాలు అందించారు. అనంతరం పత్రిక సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లలో పరిపాలనా వ్యవస్థలను విధ్వంసం చేసినవారు.. కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిన వారు నేడు రాజకీయాల కోసం అర్థం లేకుండా మాట్లాడుతున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. పంట నష్టం.. పంటలబీమా.. ఇన్ పుట్ సబ్సిడీ.. గిట్టుబాటు ధరలపై జగన్ రాజకీయాలు చేస్తున్నాడని, గతంలో తాను అధికారంలో ఉండగా రైతులకుఏం న్యాయంచేశాడో చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

**పట్టణ, పరిసర ప్రాంతాలను ముంచెత్తిన వరదనీటి సమస్య**

పట్టణాన్ని, చుట్టుపక్కల ప్రాంతాలను ముంచెత్తిన వరదనీటి సమస్యకు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో లోపాలే కారణమని, సమస్యపై 167 -ఏ బైపాస్ పీడీ ,ఇంజనీర్లతో పాటు, ఎన్.హెచ్-16 అధికారులతో మాట్లాడానని, విస్తరణ పనుల్లో ఎక్కడ లోపముందో గుర్తించినట్టు వారు చెప్పారని ప్రత్తిపాటి చెప్పారు. ఓగేరు, కుప్పగంజి వాగు ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేపట్టే రూ.20 నుంచి 25 కోట్ల విలువైన పనులకు డిసెంబర్లో టెండర్లు పిలుస్తామని ఎన్.హెచ్ పీడీ చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. అలానే 167-ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవనాయుడుతో మాట్లాడానని, డ్రైనేజ్ నీటి కోసం ఏర్పాటుచేసిన తూముల సైజులు తగ్గించడం వల్లే అధికంగా వచ్చిన వరదనీరు పసుమర్రు ఎస్టీ కాలనీని ముంచెత్తినట్టు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామని ఈ.ఈ చెప్పారని, వచ్చే వర్షాకాలం నాటికి మరలా వరద ప్రవాహం రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జాతీయ రహదారుల విభాగం తెలియచేసిందని ప్రత్తిపాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవంలి బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర



**రాజమహేంద్రవరం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ ఉక్కు మనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకుని బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కోరి మార్కెట్ అంబేద్కర్ స్టాట్యూ దగ్గర నుంచి బిజెపి తూర్పుగోదావరి జిల్లా పార్టీ ఆఫీస్ వరకు జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. బిజెపి జిల్లా ఆఫీసు నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పిక్కీ నాగేంద్ర గారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన వజ్ర సంకల్పుడు నిష్కలంక దేశభక్తుడు సమైక్య భారత నిర్మాతగా పేరుగాంచిన వ్యక్తి ఉక్కు మనిషిగా ప్రఖ్యాతి పొందారని ఆయన జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం జరపడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణ, నర్సిపల్లి హారిక ,ఎనుముల రంగబాబు, కూరగంటి సతీష్ ,మద్దిపాటి రజిని, రవిశంకర్ తగరం సురేష్ ,నరేష్ యాదవ్,శెట్టిపల్లి శివ నాగరాజు, కాలేపు సత్య సాయిరాం, బండి సత్య ప్రసాద్ సాయి ,మాట్ల ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిశుభ్రతా కార్యక్రమాలకు శ్రీకారం పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ నేతృత్వంలో డ్రై ఫ్రైడే కార్యక్రమం



**రౌతులపూడి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం గంగవరం పంచాయతీ పరిధిలోని గంగవరం గ్రామంలో డ్రై ఫ్రైడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొని గ్రామ పరిశుభ్రతా చర్యలకు ముందున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామం పరిశుభ్రంగా ఉంచడం ప్రతి గ్రామస్థుని బాధ్యత అని, తుపాన్ తీవ్రత తగ్గిన నేపథ్యంలో మళ్లీ గ్రామ శానిటేషన్ పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులలో బ్లీచింగ్ పౌడి, యాంటీ లార్వా మందు పిచికారీ చేయించారు అలాగే, ఉపాధి హామీ పథకం కింద తవ్వి వదిలేసిన ఇంకుడుగుంటలను పూడ్చివేయాలని సంబంధిత గ్రామ ప్రజలకు ఆదేశించారు. ప్రజలకు హానికరంగా మారే పనులు గ్రామంలో ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ మల్లిబాబు ఏఎన్ఎం అనార్కలి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మొంధా తుపాన్ బాధిత పునరావాసం కేంద్రంలో నిత్యావసరాల సరుకులు పంపిణి



**అల్లూరి జిల్లా అనంతగిరి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం కోనాపురం పంచాయితీ చప్పడి గ్రామంలో కోనాపురం సర్పంచ్ గుబ్బయి అప్పలమ్మ బొర్రా సర్పంచ్ జన్ని.అప్పారావు అధ్యక్షతన చప్పడి, వంట్లమామిడి గిరిజనగ్రామాల తుఫాన్ పునరావాస బాధితులకు బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ తహసీల్దార్ ఎమ్ వీరభద్రచారి, ఆధ్వర్యంలో జరిగింది, కార్యక్రంలో ముఖ్యఅతిథిగా హాజరై తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులనుపంపిణీ చేసినఅనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు,ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి. గంగరాజు, మాట్లాడుతూమొంథా తుఫాన్ ఉధృతికి కొండచరియలు విరిగి పడడంతో కోనపురం పంచాయితీ వంట్లమామిడి చప్పడి గ్రామాల్లో గిరిజన కుటుంబాలకు బొర్రా బాలుర ఆశ్రమ పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఆశ్రయం కల్పించిన అధికారులు ప్రభుత్వం పునరావాస బాధితులకు బియ్యం 25 కేజిలు, కందిపప్పు 1 కేజి, ఉల్లి పాయలు 1 కేజి, పంచదార 1 కేజి, బంగాళా దుంప 1కేజి , మంచి నూనె 1 కేజి చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు 3000 చొప్పున వారి ఎకౌంట్ లో జమ చేయుటకు అధికారులు తగు చర్యలు తీసుకొంటున్నారు.బాధిత గిరిజన కుటుంబాలకు శాశ్వత పరిష్కారం జరగాలంటే ప్రభుత్వం మోడల్ కోలనీ నిర్మించి ఆదుకోవాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని ఈ విషయం పై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యా పరిష్కారం కోసం కృషి చేస్తానని గిరిజన కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కోనపురం సూపర్ సర్పంచ్ గుబ్బాయి.రఘునాథ్ , బొర్రా సూపర్ ఎంపిటిసి సురబోయి.నవీన్ జనసేన మండల అధ్యక్షుడు చిట్టం.మురళి,టిడిపి మండల కార్యదర్శి టి.ఆనంద్,గిరిజన సంఘం నాయకుడు నరాజీ సురేష్ బాబు వి.ఆర్.ఒ విజయమణి, వి.ఆర్.ఎ లు దామోదర్, సంజీవరావు, రాజు,లబ్ధిదారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## స్వాతంత్ర్య పోరాట యోధులను నిత్యం స్మరించుకోవాలి





**క్రిష్ణగిరి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన స్వాతంత్ర్య పోరాట యోధులను నిత్యం స్మరించుకోవాలని క్రిష్ణగిరి ఎస్సై జి. కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని కంబాలపాడు గ్రామంలో ఎస్సై జి. కృష్ణమూర్తి తన సిబ్బందితో ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తన సిబ్బందితోపాటు గ్రామంలోని ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులతో కలిసి రన్ ఫర్ యూనిట్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ ప్రధాన కూడలిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఉమ్ల నాయక్ హాస్టల్ వార్డెన్లు శివశంకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ముళ్ళపొదలను తొలగించిన గ్రామ సర్పంచ్ రవి మోహన్

**క్రిష్ణగిరి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ళ పొదలను బోయ బొంతిరాళ్ల గ్రామ సర్పంచ్ జె. రవి మోహన్ శుక్రవారం జెసిబి తో తొలగించారు. ఆలం కొండ గ్రామ క్రాస్ రోడ్డు నుండి బోయ బొంతి రాళ్ల గ్రామానికి వచ్చే దారిలో ముళ్ళ కంప చెట్లు విపరీతంగా పెరిగి ప్రజల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఈ సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామం నుండి బోయ బొంతి రాళ్ల మీదుగా ఆలంకొండ క్రాస్ రోడ్డు వరకు ముళ్ళకంప చెట్లను సర్పంచ్ రవి మోహన్ తొలగింప చేశారు. రహదారి వెంట ఉన్న కంపచెట్లను తొలగించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం అప్రమత్తత వల్లే నష్ట తీవ్రత తగ్గింది ....జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగం ముంతా తుఫాన్ పై ముందస్తు ప్రణాళికలో తో నష్ట తీవ్రత తగ్గిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి తో కలిసి కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగరాయనిపాలెం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో పర్యటించి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించి వాలు కాలువ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నన్ను అనేకసార్లు అప్రమత్తం చేయడం జరిగిందని ముఖ్యంగా ఏలేరు ఆయకట్టు ఎలా ఉందని నన్ను అడగడం జరిగిందని గత సంవత్సరం ఇక్కడ భారీ వరదల కారణంగా ఎక్కువ నష్టం జరగడంతో ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారని నేను కూడా ఇక్కడ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు ప్రణాళికలతో నష్ట నివారణ తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలేరు ఆధునికరణకు కృష్ణావరం నుంచి గోనేడ వరకు రిటర్నింగ్ వాలు కట్టించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట రవి, వీరం రెడ్డి కాశి బాబు, తోట గాంధీ, తూము కుమార్, చదరం చంటిబాబు, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, జ్యోతుల రాంబాబు, బో సుబ్బారావు, ఇరిగేషన్ అధికారులు, పాల్గొన్నారు.

## వీధులను పరిశుభ్రంగా ఉంచాలి

యర్రగొండపాలెం సర్పంచి అరుణ బాయి



**యర్రగొండపాలెం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** మేజర్ పంచాయతీలోని చైతన్య నగర్ లో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా మురుగు కాలువలను శుభ్రంచేసే పనులను యర్రగొండపాలెం సర్పంచి అరుణ బాయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి పంచాయతీలోని విధులు మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్మికులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా మురుగు కాలు వలను శుభ్రం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని,ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో లోపాలు ఉంటే సహించనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేణుక, ఏఎన్ఎం తిరుపతి బాయి,ఆశ వర్కర్ లు టివి రమణ, పి జయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాశ్రీ శివాని నృత్య కళానికేతన్, తెనాలి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, ఆనందనర్తన గణపతి, శంకరా శశిధర, ఓం నమశ్శివాయ, కాలభైరవాష్టకం, ఈశ్వరా పరమేశ్వరా తదితర గీతాలకు, అష్టకాలకు గగనశ్రీ, మాన్యశ్రీ, పావని, ప్రణతి, వైష్ణవి, భవాని తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## పుల్లలచెరువులో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు.

పురవీధుల్లో ఎస్సైసంపత్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు.



**పుల్లలచెరువు అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పుల్లలచెరువులో జరుపుకున్నారు. ఎస్సై సంపత్ కుమార్‌లి సిబ్బందితో పురవీధుల్లో ప్రదర్శనగా వచ్చి యువతతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు పున రంకితమై మాతృదేశానికి మనవంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా పిలుస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మాజీ సైనికులు దాసి.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం శ్రీ స్వామి అమ్మవార్లకు ఊయలసేవ





**శ్రీశైలం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## అమరవీరుల త్యాగాలకు గౌరవార్ధం క్యాండిల్ ర్యాలీ





**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం దేవీపట్నం పోలీస్ స్టేషన్ అధికారులు ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని దేశ ఐక్యతకు, సామరస్యానికి అంకితభావాన్ని వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో దీపాలు వెలిగిస్తూ అమరవీరులకు నివాళులు అర్పించిన ఈ ర్యాలీ గ్రామ వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు త్యాగం చేసిన వీరులను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. యువత దేశ అభివృద్ధికి తమ పాత్రను నిర్వర్తించాలన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శనివారం 01-11-2025

## యర్రవరంలో ఉద్యాన పటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం- శాస్త్రవేత్తలు




**ఏలేశ్వరం అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం- శాస్త్రవేత్తలు డాక్టరు పుష్పవతి డాక్టర్ వీరాంజనేయులు, ప్రవీణ్ బాబు, మండల ఉద్యాన శాఖ అధికారిణి కె దివ్యశ్రీ కలిసి గ్రామంలో పలు ఉద్యాన పంటలను సందర్శించారు. మొంతా తుఫాను నేపథ్యంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నెలకు వొరిగిన అరటి తోటలను పరిశీలించారు. ఉద్యాన శాఖలో తీసుకోవలసిన,మెళకువలు, జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఎస్ మనోజ్,పలువురు రైతులు పాల్గొన్నారు....

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక గేద మృతి




**చెరుకుపల్లి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోనే రామ్మోట్లపాలెం గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి పాగోలు ఏడుకొండలు సన్నాఫ్ సుబ్బారావు గేద మరణించినది దాని విలువ సుమారు ఒక లక్ష యాభై వేలు ఉంటుంది ఈ విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు పిట్టు శ్రీనివాసరెడ్డి పిట్టు సాంబిరెడ్డి జన్ని పూర్ణ కుమార్ పేరు బోయిన నర్సింహమూర్తి రెడ్డి అక్కడకు చేరుకోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిందని విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు

## పోలీసలు మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ

దొడ్డవరం జంక్షన్ లో మానవహారం




**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ముగింపు సందర్భంగా మండలంలో ఎంపీడీవో కార్యాలయం నుండి దొడ్డవరం జంక్షన్ వరకు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డవరం జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కొరకు ఎందరో పోలీసులు అమరులయ్యారని వారి త్యాగానికి గుర్తుగానే అమరవీరుల సంస్థల వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, మంప ఎస్ఐ శంకర్రావు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి దళితవాడలో శివాలయం నిర్మాణం తప్పనిసరి చేయాలి..!

దేవాలయ హుండీల నిధులు హిందూ ఆలయాల పునరుద్ధరణకే వినియోగించాలి

మతమార్పిడులను అరికట్టే బాధ్యత ప్రభుత్వానిదే..!

శిథిలావస్థలో ఉన్న హిందూ దేవాలయాలను పునరుద్ధరించాలి..

హిందూ సంఘాల డిమాండ్



**ప్రత్యేక ప్రతినిధి, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని ప్రతి దళితవాడలో శివాలయాలను నిర్మించాలని హిందూ సంఘాలు, దళితవాడ హిందువులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. హిందూ దేవాలయాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్న ఉండి, నైవేద్య రుసుములు వేరే అవసరాలకు కాకుండా శిథిలావస్థలో ఉన్న ఆలయాల పునరుద్ధరణకు, అలాగే దళితవాడలలో కొత్త శివాలయాల నిర్మాణానికి మాత్రమే వినియోగించాలి అని వారు కోరుతున్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్నటువంటి హిందూ ఆలయాలను పునరుద్ధరించాలని హిందువులు కోరుతున్నారు. హిందూ సమాజ విశ్వాసాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా పేర్కొంటూ, మతమార్పిడులను అరికట్టే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్ఎస్ఎస్, హిందూ సంఘాలు స్పష్టం చేశాయి. దేవాలయ నిధులు హిందూ ధర్మ అభివృద్ధికే వినియోగించాలని వారు హితవు పలికారు. ??అఖండ భూమి ప్రత్యేక కథనం...??

## వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్....



**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సముద్రాల శ్రీనివాస్ గుప్తా కుమారుడు వినయ్ విందు కార్యక్రమం పట్టణ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, ఎగ్గిడి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాస్ గుప్తా బాల్యమిత్రులు పడాల రాంబాబు, బజ్జూరి రవీందర్, సొల్లేటి నాగభూషణం గుప్తా, ప్రకాష్ గుప్తా, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## శివ యాదవ్ గెలుపు ఖాయం....

టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి జోష్యం....



**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శివ యాదవ్ గెలుపు ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలలో శివ యాదవ్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమ విజయానికి దోహదపడతాయని ఆశభావం వ్యక్తం చేశారు....

## సమాజ శ్రేయస్సే పోలీసుల లక్ష్యం....



ఎస్సై వినయ్ కుమార్....

**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం అని ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన టు కే రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన




అనంతరం సమాజంలోని ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ, తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను కొనియాడారు. తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ సమాజంలోని చెడుపై నిరంతరం పోరాటం చేస్తున్న పోలీసులకు ప్రజల నుండి మద్దతు లభిస్తుందని చెప్పారు. ఒకే రన్ లో పాల్గొన్న యువతీ యువకులు ఆరోగ్య దృఢత్వం, శరీర దారుఢ్యాం, మానసిక ఉల్లాసం, ఆరోగ్య పరిరక్షణ పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, కిరణ్, మల్లికా, నవీన్, మహేష్, అశోక్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం..

వెల్దుర్తి మండల సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు – కార్మికుల హక్కుల సాధనకు పిలుపు




**వెల్దుర్తి, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో 105వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు బి. మాధవస్వామి, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్. గిరి సంయుక్తంగా జెండా ఆవిష్కరణ చేశారు. తరువాత పాత బస్టాండ్ సర్కిల్‌లోని ఆటో వర్కర్స్ యూనియన్ స్తూపం వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు యేసయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు జి. నాగమద్దయ్య సంయుక్తంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920లో స్థాపించబడినప్పటి నుండి కార్మిక, కర్షకుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘన చరిత్ర కలిగిన సంస్థ అని పేర్కొన్నారు. అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించిన హక్కులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

**నాయకులు మరింతగా మాట్లాడుతూ**

ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

వారి ప్రధాన డిమాండ్లు: నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి ప్రతి ఉద్యోగికి కనీస వేతనం ?26,000 అమలు చేయాలి స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి కార్మిక రైతు ప్రజల వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు యేసయ్య, జి. నాగమద్దయ్య, ఎన్. గిరి, కే. అనిల్, కృష్ణ, మబ్బుల్, సుంకన్న, నారాయణ, పామయ్య, చిరంజీవి, భాస్కర్, అలాగే కర్నూల్ స్టాండ్, రత్నపల్లె, పుల్లగుమ్మి, బోయనపల్లె, మినీ ఆటో, కృష్ణగిరి, చెరుకులపాడు, లద్దగిరి, అల్లుగుండు, బొమ్మిరెడ్డిపల్లె, మల్లెపల్లె, ఎరుకల చెరువు ప్రాంతాల ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

## ధర్మ ధీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల.....





**ఆలేరు అక్టోబర్ 31.(అఖండభూమి న్యూస్):** బిసి లకు 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించకుండా బీసీలను నయవంచనకు గురిచేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారంనాడు హైదరాబాద్ లోని ఉస్మానియా క్యాంపస్ లో ఓయు బీసీ జేఏసి ఆధ్వర్యంలో బీసీ కులాలకు చట్ట సభల్లో రిజర్వేషన్ల సాధనకై చేపట్టిన ధర్మ దీక్షకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మెడలు వంచన బీసీలకు చట్టసభలలో ప్రాతినిధ్యం సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి, పార్లమెంటులకు పంపినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమోదించకుండా బీసీలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే, బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లను ఆమోదించడం ద్వారా విద్య, ఉద్యోగ రంగాలలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అన్ని సంఘాలు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదిస్తే కాంగ్రెస్ పార్టీ పేరు చిరస్థాయిలో నిలుస్తుందని దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటుందని ఆరోపించారు. విద్యావంతులు, విద్యార్థులు, మేధావులు మేల్కొని బీసీ రిజర్వేషన్ల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఓయూ జేఏసి నాయకులు రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, కోదండరామ్, విశారదన్ జస్టిస్ ఈశ్వరయ్య , విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, డాక్టర్ నిజ్జన రమేష్, డాక్టర్ వట్టికూటి రామారావు, సాంబశివ, డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ, లింగస్వామి కురుమ, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, కోరే కుమార్, స్వామి, అరుణ్, సుధాకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.....

## మహిళా ఉక్కుమనిషి ఇందిరాగాంధీ....

ఇందిరాగాంధీ వర్ధంతి సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య....




**తుర్కపల్లి అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా పనిచేసిన ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినల చైతన్య మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ముందుగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి క్షేత్రస్థాయి వరకు అమలుపరచిన ఇందిరా గాంధీ పాలన చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కితాభిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మమత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జివిలికపల్లి శ్రీనివాస్, బిసి సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ఐలయ్య, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు సన్నాయిల రఘు, బిసి సెల్ నాయకులు రామగొని వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు పసుల సతీష్, ఇందిరానగర్ కనకయ్య, రాజాలు, హనుమంత్ నాయక్, బాలు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలుగుల జనార్ధన్, అమరేందర్, చాడ కరుణాకర్ రెడ్డి, బోయిని కొండల్, రత్నాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు....

## సరైన తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ దాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు.

**సూర్యాపేట, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా, చివ్వేముల మండలం, ఐలాపురం, సూర్య తండాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొంథా తుఫాన్ కారణంగా ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం వర్షాలు ఆగినందున ఎండలకు ధాన్యాన్ని ఆరబెట్టి నిర్దేశించిన ప్రకారం 17 శాతం తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయా కొనుగోలు కేంద్రాలకు పంపించిన టార్పాలిన్లను రైతులకు అందజేయాలని ఆదేశించారు. ఐలాపురం ఐకెపిసి కేంద్రానికి ప్రభుత్వం సరఫరా చేసిన టార్పాలిన్లను ఆయన తనిఖీ చేశారు. ఎన్ని టార్పాలిన్లు పంపించారని? ప్యాడీ క్లీనర్లు ఎక్కడున్నాయని? అడిగి తెలుసుకున్నారు .అంతేకాక రోడ్డుపై ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఎకరాకు ఎంత ధాన్యం వస్తుందని? కోతకోయడానికి ఎంత సమయం పడుతుందని? అడిగి తెలుసుకున్నారు. ఐలాపురం కొనుగోలు కేంద్రం నుండి శనివారం కనీసం ఒక లారీ ధాన్యాన్ని మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని సెంటర్ ఇంఛార్జీని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన సెంటర్ మిల్ ట్యాగింగ్ ను ఆన్లైన్లో ట్యాబ్ ద్వారా పరిశీలించడమే కాకుండా ట్యాబ్ ఎంట్రీ ,హమాలీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లు ట్యాగింగ్ విషయమై పౌరసరఫరాల జిల్లా అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సూర్య తండాలో కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను ఆరైవల్ రిజిస్టర్ లో పరిశీలించారు. అంతేకాక కేంద్రంలో ఉన్న వరి ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించారు. వెంటనే కాంటావేసి మిల్లులకు పంపించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ధాన్యానికి సంబంధించిన రిజిస్టర్లు, లెక్కలు ఎప్పటికప్పుడు కరెక్ట్ గా రాయాలని సెంటర్ ఇన్చార్జీలను ఆదేశించారు. తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపిఎం వెంకయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, కొనుగోలు కేంద్రం ఇన్చార్జీలు శ్రీనివాసులు, జ్యోతి ,తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజహరుద్దీన్....




**హైదరాబాద్ అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా శుక్రవారం నాడు మాజీ క్రికెటర్, మాజీ సీఎం, అజహరుద్దీన్ తో హైదరాబాదులోని రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.....

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు....

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు.....



**హైదరాబాద్ అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ఏమాత్రం సరి కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ఎంత మాత్రం సరికాదని వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదర్ జర్నలిస్టును అరెస్టు చేయకుండా, మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసులు కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్ కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని సుప్రీంకోర్టు పేర్కొన్నది....

అఖండ భూమి
శనివారం 01-11-2025

# దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

జిల్లా కలక్టర్, జిల్లా ఎస్పీ.
జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం.
1000 మందికి పైగా పౌరులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం.
కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.



**సూర్యాపేట, అక్టోబర్ 31,(అఖండ బూమి న్యూస్):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం మరియు పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు 1000 మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ ఐఏఎస్, ఇలా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గార్లు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత మరియు దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ నందలాల్ పవర్ ఐఏఎస్ గారు మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నందు ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ గారు కోరారు. జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈరోజు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని వెయ్యి మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించడం జరిగిందన్నారు ఇంత పెద్దనాన్న ఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. స్వతంత్ర అనంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి మరువలేనిదని ఆయన సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం 31 అక్టోబర్ ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం నందు డిసిఆర్బి డిఎస్పి రవి, ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి, ఏం ఆర్వోకృష్ణ, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్ ఐ జానయ్య, పట్టణ ఎస్ ఐ లు, సాయిరాం, మహేందర్ నాథ్, శివతేజ, ఆర్ఎస్ ఐ లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత అన్నారు.

# జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు (ప్రెస్ క్లబ్) నిర్మించాలి



రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**సూర్యాపేట, అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా,నియోజకవర్గ కేంద్రాల్లో యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు,ప్రెస్ క్లబ్ లు నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేటు భవనంలో ఏర్పాటుచేసిన యూనియన్ సమావేశంలో యాదగిరి మాట్లాడారు.రాష్ట్రంలో చాలాచోట్ల జర్నలిస్టులు పక్కా భవనాలు లేక,నిలువ నీడ లేక అద్దె భవనాల్లో పాడుబడిన ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రెస్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని ఇది ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే అన్ని యూనియన్లు ఒక్కతాటి మీద నడవాలని అప్పుడే జర్నలిస్టుల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటాయని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు కోసం త్వరలోనే అధికారులను అధికార పార్టీ నాయకులను కలిసి వినతి పత్రం ఇస్తామని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్ రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర సలహాదారులు మానుకొండ రాముసూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ము గాని సైదులు గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశ గాని వెంకట్ గౌడ్ సూర్యాపేట నియోజకవర్గం సలహాదారులు బచ్చలకూరి వెంకన్న సూర్యాపేట నియోజకవర్గం నాయకులు యాతాకుల మధుసూదన్ కుంచం రాంబాబు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులకు అండగా ఏఐటియుసి నిరంతర పోరాటాలు












ఘనంగా ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు....

**భువనగిరి అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** 1920 అక్టోబర్ 31న ముంబైలో ఆవిర్భవించిన భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ లు చెప్పారు. శుక్రవారం నాడు ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి పతాకాన్ని జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ జిల్లా హాస్పిటల్, సివిల్ సప్లై హమాలి యూనియన్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు, నూతన బస్టాండ్ వద్ద భువనగిరి, ఉప్పల్, మోత్కూర్ రూట్ టాటా ఏసీ యూనియన్, ఘట్కేసర్, యాదగిరిగుట్ట, భువనగిరి పట్టణం ఆటో యూనియన్ల అడ్డాల వద్ద ఏఐటియుసి జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఆరోపించారు. బ్రిటిష్ కాలం నాడే అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కార్పొరేట్ యాజమాన్యాల కు అనుకూలంగా ఉండే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులు తమ హక్కులు, కనీస వేతనాలను సాధించుకోవడం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, సామల భాస్కర్, వల్దాస్ నరసింహ, ముంతాజ్ బేగం, గుర్రాల శ్రీను, కొత్త కృష్ణ, మరిపల్లి సాయి, బాగుల వసంత, బోయిని బిక్షపతి, భూపాల్ రెడ్డి, గణేష్, పాండు, మైసయ్య, జహంగీర్, విజయలక్ష్మి, నిర్మల, స్వామి, సంధ్య, లక్ష్మి, జగన్, సత్యనారాయణ, అండాలు, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు....

# లక్షల ప్రజాధనాన్ని వృథా చేసిన మున్సిపల్ అధికారులు

బెల్లంపల్లి సింగరేణి ఫంక్షన్ హాల్ సమీపంలో షెడ్ల కూల్చివేతతో ఆగ్రహం





**బెల్లంపల్లి అక్టోబర్ 31(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఫంక్షన్ హాల్ సమీపంలో శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో సుమారు 8 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్లు ఇప్పుడు నేలమట్టం అవుతున్నాయి.రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం ఇటీవల మున్సిపల్ అధికారులు ఆ షెడ్లను పూర్తిగా కూల్చివేయడంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ప్రజాధనంతో నిర్మించిన షెడ్లను కొద్ది నెలలకే కూల్చివేయడం అన్యాయమని స్థానిక వ్యాపారులు అంటున్నారు.అప్పుడేమో ఎటువంటి ప్రణాళిక లేకుండా నిర్మించారని,ఇప్పుడేమో కూల్చేయడం వల్ల డబ్బు వృథా అయిందని మరికొందరు మండిపడుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజల సొమ్ముతో జాగ్రత్తగా వ్యవహరించాలని,ఇలా నిర్లక్ష్యంగా ప్రజల డబ్బులు ఖర్చు చేస్తే ఎవరు బాధ్యత వహిస్తారు చెప్పాలని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన షెడ్లు ఇప్పుడు మట్టిపాలు కావడం పట్ల నాటి పాలకవర్గం అనాలోచిత నిర్ణయమే కారణమని నగర ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు...

# ఎమ్మెల్యేల బుజ్జగింపుల పర్వం....

పలువురికి కార్పొరేషన్, ఇతర పదవుల కేటాయింపు....





**హైదరాబాద్ అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** మంత్రి పదవి ఆశిస్తూ భంగపడ్డ పలువురుని బుజ్జగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కృషి చేస్తుంది. మంత్రి పదవి ఆశించి భంగపడ్డ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ ను పౌరసరఫరాల సంస్థ చైర్మన్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారులుగా నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది......

# సామినేని రామారావు మాజీ సిపిఎం ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యుడి దారుణ హత్య

ఖండించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య






**బెల్లంపల్లి అక్టోబర్ 31(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా కమిటీ సమావేశంలో సామినేని రామారావుకు ఘననివాళులు అర్పించి,ఈ సందర్భంగా ఏరియా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పైళ్ల ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ... చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు,తెలంగాణ రైతు సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని రామారావుని శుక్రవారం తెల్లవారుజామున కాంగ్రెస్ గుండాలు అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో పాతరపాడు గ్రామపంచాయతీలో ఓడిపోతామని భయంతోనే కాంగ్రెస్ గుండాలు అత్యంత కిరాతకంగా కాపు కాశి హత్య చేశారన్నారు. తెల్లవారుజామున తన ఇంట్లో ఉండగా కాంగ్రెస్ గుండాలు కాపుకాసి కత్తులతో పొడిచి చంపారు.సామినేని రామారావు ను హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,కనికరపు అశోక్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,దాగం రాజారాం,గుమస అశోక్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, అబ్బోజురమణ చల్లూరిదేవదాస్,దాగం శ్రీకాంత్ బెల్లంపల్లి ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# పాలకుల మోసాలపై, కష్టజీవులు, కార్మికుల సమస్యల పరిష్కారం కై ప్రజా సాంస్కృతిని, కళారూపాలను విస్తృత పరుస్తాం....

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నాగయ్య....




**భువనగిరి అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, మనువాద సంస్కృతిపై, కష్టజీవులు, కార్మికుల సమస్యల పరిష్కారం ప్రజా సాంస్కృతిని, ప్రజా కళలను విస్తృత పరుస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి నాగయ్య అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగా కార్యకర్తల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాతి ప్రజా కళలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని కూలి, భూమి, వివక్షత లాంటి సమస్యల పైన ప్రజలను కదిలించి పోరాటాలలో ముందుండేందుకు దోహద పడిందని గుర్తు చేశారు. నేటి సమాజంలో నూతన ఆర్థిక విధానాలతో, సనాతన పద్ధతులలో పాలకులు, పెట్టుబడిదారులు ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆ మోసాల పై ప్రజలు తిరుగుబాటు చేయకుండా మతతత్వ వాదులు సనాతన ధర్మం పేరుతో ప్రజలను ఉద్యమించకుండా అణచివేస్తూ, మభ్యపెడుతున్నారని చెప్పారు. ఈ విధానాలకు, పాలకుల మోసాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటం వైపు నడిపించేందుకు ప్రజా సాంస్కృతిని, ప్రజా కలలను ముందుకు తీసుకుపోయి చైతన్యవంతం చేస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, కార్మికులు సంగటితంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర బాధ్యులు జి రాములు మాట్లాడుతూ ప్రజా కళలు, సంస్కృతి మానవుని దయనాందిన జీవితంలో వారి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయని గుర్తు చేశారు. నాటి సంస్కృతిని నేటి పాలకులు కలుషితం చేసి, ప్రజలను మూఢవిశ్వాసాల వైపు మళ్ళిస్తున్నారని ఆరోపించారు.అనేక దేశాలు చైతన్యవంతంతో నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అభివృద్ధి చెందుతుంటే నేటి పాలక బిజెపి దేశంలోని ప్రజలను మూఢవిశ్వాసాల వైపు నెడుతున్నారని అన్నారు. సనాతన సంస్కృతికి ప్రత్యమ్యంగా ప్రజా సంస్కృతిని, ప్రజా కలలను ముందుకు తీసుకుపోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు మాట్లాడుతూ నవంబర్ 3,4 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భూమి, కూలి, ఉపాధి సమస్యలు పెద్ద ఎత్తున ఉన్నాయని అన్నారు. వాటిపై చర్చించి నవంబర్, డిసెంబర్, జనవరి మాసాలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పోరాటాలను రూపొందించి ఉద్యమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రామారావును కాంగ్రెస్ గుండాలు శుక్రవారం ఉదయం హత్య చేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. నిందితులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రామారావు మృతికి రాష్ట్ర కమిటీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ, రాష్ట్ర నాయకులు బోల్లు యాదగిరి, జిల్లా నాయకులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, మల్లేశం, పాండు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు....

# వధూవరులను ఆశీర్వదించిన క్యామ....



**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 31.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన గడ్డం శంకరమ్మ నర్సింహల కుమార్తె కూతురు వైశాలి వివాహం శుక్రవారం నాడునరేష్ తో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులులి క్యామ మల్లేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# పట్టా ముసుగులో దళితుల భూములు కబ్జా



**బెల్లంపల్లి అక్టోబర్ 31 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అచలాపూర్ శివారులో 928 పీపీ భూములను,పట్టా ముసుగులో దళితుల భూములాను కబ్జాలు చేస్తుంన్నారూ.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ కుశ్న పల్లి రాజలింగు మాట్లాడుతూ... దళితుడైనటువంటి గోగర్ల శేఖర్ గత 40 సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకుని తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు,దాని పక్కనే ఆనుకొని ఉన్న తాండూరు మండల అచ్చులాపూర్ శివారులో గల సర్వే నంబర్ 926 పట్టా భూమిని చిట్ల రమేష్ తన సోదరులు కొనుక్కోవడం జరిగింది.926 గల పట్ట చూపిస్తూ 928 పీపీ భూమిని కబ్జా చేసిండని గత మూడు సంవత్సరాల నుండి గోగర్ల శేఖర్ తాండూర్ ఎంఆర్ఓ,బెల్లంపల్లి ఆర్డీఓ లకు పిర్యాదు చేయడం జరిగింది.గత సంవత్సరం 24-8- 2004లో తాండూర్ మండల్ అచలాపూర్ శివారులోగల సర్వే నంబర్ 928.మూడెకరాలు భూమికి 145 సెక్షన్ విధించినారు.దాన్ని గౌరవిస్తూ దళితుడైన గోగర్ల శేఖర్ భూమిలో ఏ పంట వేయకుండా ఉన్నారు.కానీ బీసీ కాపు కులస్తులు కొంత మంది ఆర్డీఓ.ఎంఆర్ఓ 145 సెక్షన్ విధించి ఉన్న భూమిని దౌర్జన్యంగా సాగుచేస్తూన్నారు.ఇట్టి విషయమై గత మూడు నెలల క్రితం గోగార్ల శేఖర్ ఎంఆర్ఓకు పిర్యాదు చేయడం జరిగింది.ఎమ్మార్వో స్పందిస్తూ ఆర్ఐ ఐన అజాజాద్దీన్ కు మోక మీదికి పోయి చూసి రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించడం జరిగింది.కానీ ఆర్ఐ అజాజుద్దీన్ మోకా పైకి రాకుండ జీపీవో చైన్ మెన్ లను పంపించడం జరిగింది. వచ్చిన వాల్లు మోకా మీద చూసి మూడు ఎకరాల భూమి కాలిగా లేదు పంట వేసి ఉన్నదని చెప్పి రిపోర్ట్ ఆర్ఐ ఇస్తారు అనిచెప్పి వెళ్లిపోయారు.ఆర్ఐ ఇప్పటివరకు రిపోర్ట్ ఇవ్వడం లేదు ఆర్ఐ కబ్జా దారులతో కుమ్మక్కై జాప్యం చేస్తున్నారూ.24 గంటలలో రిపోర్ట్ ఇవ్వకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని మాదిగ హక్కుల దండోర డిమాండ్ చేస్తు%శీ%దన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి కుశ్నపెల్లి రాజలింగ్,నాతరి బీమయ్య మండల కార్యదర్శి లింగంపెల్లి రమేష్ మండల ఉప అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్ అసాధపు పోషలింగు జంగపెల్లి అనిల్,బరిగేలా అంకులుతదితరులు పాల్గొన్నారు...

# దిగివచ్చిన కొబ్బరి ధర....



**ఆలేరు అక్టోబర్ 31. (అఖండభూమి న్యూస్):** ఇటీవల పండుగల సందర్భంగా ఆకాశం వైపు పరుగులు పెట్టిన కొబ్బరి ధరలు ప్రస్తుతం నేలచూపులు చూస్తున్నాయి. కోనసీమలో పచ్చి కొబ్బరి ధర 22 వేల (1000 కొబ్బరికాయలకు) నుండి 23 వేల వరకు ప్రస్తుతం పలుకుతుంది. మొన్నటి వరకు 27 వేల నుండి 28 వేల వరకు క్రయవిక్రయాలు జరిగాయి. కురిడి కొబ్బరి 26 వేల నుండి 27 వేల వరకు కొనుగోలు జరిగాయి. వీటిపై కూడా మూడు నుండి నాలుగు వేల రూపాయల వరకు ధరలు తగ్గాయి.....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559